
www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
11.02.2024
సంపుటి:2 సంచిక:120

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



## ఏ శాఖకు ఎన్నెన్ని నిధులంటే..

| | |
|---|---|
| వ్యవసాయానికి | రూ.19,746 కోట్లు |
| పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి | రూ.40,080 కోట్లు |
| నీటిపారుదల శాఖకు | రూ.28,024 కోట్లు |
| ఐటీ శాఖకు | రూ.774 కోట్లు |
| పురపాలక శాఖకు | రూ.11,692 కోట్లు |
| విద్యా రంగానికి | రూ.21,389 కోట్లు |
| మూసీ ప్రాజెక్టుకు | రూ.1,000 కోట్లు |
| వైద్య రంగానికి | రూ.11,500 కోట్లు |
| ఎస్సీ సంక్షేమ శాఖకు | రూ.21,874 కోట్లు |
| బీసీ సంక్షేమ శాఖకు | రూ.8,000 కోట్లు |
| ఎస్టీ సంక్షేమ శాఖకు | రూ.13,313 కోట్లు |
| మైనారిటీ సంక్షేమ శాఖకు | రూ.2,262 కోట్లు |
| గృహ నిర్మాణ రంగానికి | రూ.7,740 కోట్లు |
| ఎస్సీ, ఎస్టీ గురుకుల భవన నిర్మాణాల కోసం | రూ.1250 కోట్లు |
| పరిశ్రమల శాఖకు | రూ. 2543 కోట్లు |
| తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు | రూ.500 కోట్లు |
| యూనివర్సిటీల్లో సదుపాయాలకు | రూ.500 కోట్లు |
| విద్యుత్ సంస్థలకు | రూ.16,825 కోట్లు |



## ఓటాన్ అకౌంట్ బడ్జెట్

# రూ.2,75,891 కోట్లు

- తొలిపద్దును ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క
- ఆరు గ్యారెంటీలకు అధిక ప్రాధాన్యం ఇస్తామని వెల్లడి
- సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం చేస్తామని వెల్లడి
- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసింది
- సంతులిత వృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతాం

**తెలంగాణ బడ్జెట్ తొలిసారి ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క గత పాలకులను తూర్పార బట్టారు. పదేళ్లుగా బడ్జెట్ ప్రవేశ పెట్టిన పాలకు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేశారని ఆరోపించారు. ధనిక రాష్ట్రాన్ని నిరు పేద అప్పులు రాష్ట్రంగా మార్చేశారని విమర్శలు చేశారు. అంతేకాకుండా బడ్జెట్ లెక్కలు అన్ని తప్పులు తడకలుగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,75,891 కోట్ల అంచనాలతో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థిక మంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రూ.2,01,178 కోట్ల రెవెన్యూ వ్యయం, రూ.29,669 కోట్ల మూలధన వ్యయంతో కొత్త ప్రభుత్వ తొలి పద్దును ప్రతిపాదించారు. మార్పు కోరుతూ తెలంగాణ ప్రజలు స్వేచ్ఛను సాధించుకున్నారని.. వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో భట్టి తెలిపారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించే స్ఫూర్తితో బడ్జెట్‌ను ప్రతిపాదించినట్లు వివరించారు. గత ప్రభుత్వ పథకాలు గొప్ప.. అమలుకు దిబ్బ అన్నట్లుగా ఉండేవన్నారు. గత పాలకుల నిర్వాకంతో ధనిక రాష్ట్రం ఆర్థిక కష్టాల పాలైందని చెప్పారు. గత ప్రభుత్వ అప్పులను అధిగమించి అభివృద్ధిలో సంతులిత వృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తామని వెల్లడించారు.**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

బడ్జెట్‌లో భట్టి విక్రమార్క చేసిన ఆరోపణలు ఆయన మాటల్లోనే" గత పాలకుల నిర్వాకంతో మన ధనిక రాష్ట్రంలో కూడా ఆర్థిక కష్టాలు వచ్చాయి. పూట గడవడం కూడా కష్టం అనేతం కనిష్ట స్థాయికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చు చేర్చారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనివ్వకుండా ప్రజలకు ఏ మాత్రం అవసరం లేని ఆర్భాటాలకు డబ్బు ఖర్చు చేశారు. రాష్ట్రం ఆర్థికంగా ఎంత దురదృష్టకర పరిస్థితుల్లో ఉందంటే ప్రతి నెల 1 వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, పెన్షనర్లకు జీతాలు ఇవ్వలేనటువంటి పరిస్థితి. దీని వల్ల ఉద్యోగుల క్రెడిట్ స్కోర్ దెబ్బతినడం వల్ల వారు రుణాలు పందలేకుండా పోతున్నారు. అందుకే తెలంగాణ రాష్ట్ర ఆర్థికి పరిస్థితిని ప్రజల జీవితాలను దుర్భరం చేసే దిశగా సాగిన ప్రజా వ్యతిరేక పాలనకు ప్రజలకు చరమ గీతం పాడారు. ఇదే ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పతనం. దివాళా తీసిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి ఇప్పటికే దుబాబా ఖర్చులు తగ్గించాం. ఆర్థిక క్రమశిక్షణతోపాటు మెరుగైన సంక్షేమ పాలన

..మిగతా 2 లో



## రాష్ట్రాన్ని నడుపుతున్న

# వ్యక్తే ఒక క్రిమినల్

- తాము ప్రతిపక్షమే అనే భ్రమలో కాంగ్రెస్ ఉంది
- 420 హామీలకు కేవలం రూ.57వేల కోట్లు మాత్రమేనా?
- తెలంగాణ ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టు పెట్టిందే రేవంత్ రెడ్డి
- ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగానే ఈనెల 13న ఛలో నల్లగొండ
- కాంగ్రెస్ నేతలకు కాళేశ్వరంపై అవగాహన, ఇంగిత జ్ఞానం లేదు
- కాళేశ్వరంపై ఏ విచారణకైనా సిద్ధమని గతంలో ప్రకటించాము
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ మండిపడ్డారు. రాష్ట్రాన్ని నడుపుతున్న వ్యక్తే ఒక క్రిమినల్ అని, ఓటుకు నోటు కేసులో దొరికి పోయిన దొంగ అని, ఆయనకు క్రిమినల్ ఆలోచనలు తప్ప ఇంకొకటి లేదని ఫైర్ అయ్యాడు. తెలంగాణ భవన్‌లో శనివారం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇంకా తాము ప్రతిపక్షమే అనే భ్రమలో ఉందని, అందుకే బట్ట కాల్చి

..మిగతా 2 లో

## అడ్డంకులు ఎదురైనా..

# అభివృద్ధి ఆగలేదు

- ఐదేళ్లలో అద్భుతమైన ఫలితాలు సాధించాం
- భారతదేశ సత్తా ఏమిటో ప్రపంచానికి తెలుసు
- 'వికసిత్ భారత్' ఫలాలు మన భావితరాలకు అందుతాయి
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

గడిచిన ఐదేళ్లలో తమ ప్రభుత్వం అద్భుతమైన ఫలితాలు సాధించిందని, కరోనా వంటి అనేక అడ్డంకులు ఎదురైనా.. దేశంలో అభివృద్ధి మాత్రం ఆగలేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంట్ సమావేశాల చివరి రోజు సందర్భంగా శనివారం ప్రధాని మోదీ లోక్‌సభలో ప్రసంగించారు. ఈ సమావేశాల్లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. 'ఈ ఐదేళ్లలో దేశంలో అద్భుతమైన ఫలితాలు సాధించాం.. రిఫామ్, పర్‌ఫామ్, ట్రాన్స్‌ఫామ్ జరిగాయి. మా పరిపాలనతో ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెరిగింది. ఎన్ని అడ్డంకులు ఎదురైనా దేశంలో అభివృద్ధి ఆగలేదు. భారతదేశ సత్తా ఏమిటో ప్రపంచానికి తెలుసు' అని అన్నారు. ఎన్నో తరాలు, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నిర్ణయాలను ప్రస్తుత లోక్‌సభ

..మిగతా 2 లో



## రుణమాఫీ, రైతు బీమా పరిస్థితేంటి?

- కౌలు, రైతు కూలీలకు భరోసా నీటిమీద రాతలేనా?
- రైతు డిక్లరేషన్ చిత్తు కాగితమేనా?
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్ర బడ్జెట్ పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. వ్యవసాయానికి రూ.19,746 కోట్లు మాత్రమే కేటాయించారని, మరి రైతు భరోసా, రుణమాఫీ, పంట బీమా, రైతు బీమా, వడ్డీ లేని పంటరుణాలు, విత్తనాభివృద్ధి పరిస్థితేంటని ఆయన శనివారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలన అంకెల గారడీ అయితే.. కాంగ్రెస్ పాలన అంకెల గారడీ, మాటల గారడీ అని మండిపడ్డారు. గత ప్రభుత్వాన్ని తిట్టడానికే ఎక్కువ పేజీలు కేటాయించారు తప్ప.. వారిచ్చిన ఎన్నికల వాగ్ధానాల కోసం చెప్పిందేమీ లేదని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయరంగ కార్యక్రమాలకు ఈ బడ్జెట్ ఎలా సరిపోతుందో సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. కౌలు రైతులకు, రైతు కూలీలకు భరోసా నీటిమీద

..మిగతా 2 లో




- దేశంలోని అన్నిమెట్రో నగరాలకు సమానంగా రియాల్టీలో ఎదుగుదల
- మెరుగైన మౌలిక వసతులు, పెట్టుబడులతో మార్కెట్‌కు సానుకూలం
- రియాలిటీ రంగంలో విశ్వనగరానికి పుష్కళమైన పెట్టుబడులు
- వచ్చే ఏడాదిలో రియల్ ఎస్టేట్ లీడర్‌గా గుర్తింపు

..మిగతా 4 లో

# రైతులకు 'మొండి చెయ్యే'

- రేవంత్ సర్కారు రైతుల ఆగ్రహానికి గురికాకతప్పదు
- రైతుల కోసం 82 వేల కోట్లు కావాల్సిన చోట.. 19 కోట్లేనా?
- 6 గ్యారంటీలకు బడ్జెట్‌లో సరైన కేటాయింపులే చేయలేదు
- బడ్జెట్ లో పంటలకు బోనస్ ప్రస్తావనే కనిపించలేదు
- రైతు రుణమాఫీకి బడ్జెట్‌లో రూపాయి కూడా కేటాయించలేదు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలను మోసం చేయాలని చూస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. బడ్జెట్‌లో రైతులకు మొండి చెయ్యే చూపించారని మండిపడ్డారు. రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీకి సరైన కేటాయింపులు చేయలేదన్నారు. రైతుల కోసం ప్రకటించిన పథకాల అమలుకు మొత్తం రూ. 82 వేల కోట్లు కావాల్సిన చోట.. బడ్జెట్‌లో వ్యవసాయానికి కేటాయించిన మొత్తమే 19 కోట్లని హరీష్ రావు చెప్పారు. శనివారం తెలంగాణ అసెంబ్లీలో మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం అనంతరం అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద హరీష్ రావు మాట్లాడారు.

బడ్జెట్ లో రైతు భరోసా, 6 గ్యారంటీలకు బడ్జెట్‌లో సరైన కేటాయింపులే చేయలేదన్నారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్.. కేటాయింపులే లేకుండా హామీలు ఎలా అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో కోటి 50 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. వీళ్లు (కాంగ్రెస్) చెప్పినట్లు ఎకరానికి రూ.15 వేలు ఇవ్వాలంటే, రైతు భరోసాకే రూ. 22,500 కోట్లు కావాలి. ఇక రుణమాఫీకి 40,000 కోట్ల రూపాయలు

..మిగతా 2 లో



# ఎన్నికల్లో ఒంటరి పోరాటం

- ఆ 14 స్థానాల్లో మేమే
- ఇండియా కూటమికి షాక్
- పంజాబ్, చండీగఢ్‌లో మొత్తం 14 స్థానాలకు పోటీ
- వచ్చే 10-15 రోజుల్లో అభ్యర్థుల ప్రకటన
- ఢిల్లీ సీఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

దేశంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమిని గద్దె దింపేందుకు ఏర్పడ్డ విపక్షాల ఇండియా కూటమికి వరుస ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే లోక్సభ ఎన్నికల్లో ఒంటరిగానే బరిలో దిగుతామని బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించగా, తాజాగా ఆమ్ ఆద్మీ పార్టీ మరో షాక్ ఇచ్చింది. పంజాబ్, చండీగఢ్‌లోని కూటమితో తమకు ఎలాంటి పొత్తు ఉండదని ప్రకటించింది. పంజాబ్, చండీగఢ్‌లోని మొత్తం 14 లోక్‌సభ స్థానాలకు తాము పార్టీ ఒంటరిగా పోటీ చేస్తామని ప్రకటించారు ఆప్ కన్వీనర్, దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్. వచ్చే 1015 రోజుల్లో మొత్తం 14 స్థానాలకు గాను అభ్యర్థులను ప్రకటిస్తామని చెప్పారు. పంజాబ్‌లోని అమ్లోహ్‌లో ఘర్ రేషన్ పథకాన్ని ప్రారంభించిన కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు. మొత్తం 14 స్థానాల్లో అఖండ మెజారిటీతో ఆప్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. "మరోసారి మీ ఆశీస్సులు కోరుతున్నాను. మరో రెండు నెలల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. పంజాబ్‌లో 13 సీట్లు, చండీగఢ్‌లో ఒకటి. మొత్తంగా 14 సీట్లు ఉన్నాయి. వచ్చే 1015 రోజుల్లో ఆమ్ ఆద్మీ పార్టీ మొత్తం 14 స్థానాలకు అభ్యర్థులను ప్రకటిస్తుంది. మీరు రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాకు మద్దతిచ్చినట్లే, సార్వత్రిక పోరులో 14 స్థానాల్లో ఆప్ను గెలిపించండి. తమ పార్టీ గుర్తు చీపురుకు ఓటు వేయండి" అని కేజ్రీవాల్ ప్రజలను కోరారు. మరోవైపు, కేజ్రీవాల్ ప్రకటనపై పంజాబ్ బీజేపీ నేత మంజీందర్ సింగ్ స్పందించారు. "ఏజెన్సీలపై ఒత్తిడి తెచ్చి అవినీతి ద్వారా కూడబెట్టిన సొమ్మును కాపాడుకోవడమే ఇండియా కూటమి ఏకైక ఉద్దేశం. ఆ కూటమికి ఎలాంటి సిద్ధాంతాలు, ఆలోచనలు లేవు. కాంగ్రెస్ పార్టీతో అధికారం పంచుకోవడాన్ని అరవింద్ కేజ్రీవాల్ ఎప్పటికీ కోరుకోరు. పంజాబ్‌లో ఒంటరిగానే పోటీ చేస్తారు. తాను దోచుకున్నది కాంగ్రెస్తో పంచుకోరు" అని ఆరోపించారు.

# అడ్డంకులు ఎదురైనా.. అభివృద్ధి ఆగలేదు

**మొదటిపేజీ తరువాయి**

కాలంలో తీసుకున్నామన్నారు. 'ఆర్టికల్ 370' రద్దును ఈ సందర్భంగా ఉటంకించారు. సభలో 'రామ మందిరం'పై తీర్మానం.. భవిష్యత్తు తరాలకు దేశ విలువలపై గర్వపడేలా రాజ్యాంగపరమైన స్థైర్యాన్ని ఇస్తుందన్నారు. తమ పాలనలో రిఫామ్, పెర్ఫామ్, ట్రాన్స్‌ఫామ్‌లపై దృష్టి సారించామన్నారు. స్వాతంత్ర్య సాధన లక్ష్యాలను నిత్యం స్మరించుకుంటున్నామని, వాటి దిశగా తమ పాలన కొనసాగుతుందన్నారు. మరో పాతికేళ్లలో అభివృద్ధి చెందిన దేశంగా మారతామని.. 'వికసిత్ భారత్' ఫలాలు మన భావితరాలకు అందుతాయన్నారు. జీ20 సదస్సును విజయవంతంగా నిర్వహించామని, దీంతో విశ్వవేదికపై దేశ ప్రతిష్ఠ మరింత పెరిగిందని వివరించారు. కొత్త పార్లమెంటు భవనం మనందరికీ గర్వకారణమన్నారు. డిజిటలైజేషన్‌తో కాగితరహిత పార్లమెంటుగా తీర్చిదిద్దినట్లు ప్రధాని మోదీ వెల్లడించారు.

# రుణమాఫీ, రైతు బీమా పరిస్థితేంటి?

**మొదటిపేజీ తరువాయి**

రాతలేనా? అని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ 6 గ్యారంటీల్లో రైతులకు ఇచ్చిన గ్యారంటీ.. ఇక అమలుకానట్టేనని ఆయన చురకలంటించారు. వరంగల్ లో కాంగ్రెస్ ఇచ్చిన రైతు డిక్లరేషన్ చిత్తు కాగితమేనని కాంగ్రెస్ బడ్జెట్ చెబుతోందని ఎద్దేవాచేశారు. కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను చెత్తబుట్టలో వేశారన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల గురించి బడ్జెట్ లో ఎక్కడా చెప్పలేదని, అంటే ఈ సంవత్సరంలో ఎన్నికలు నిర్వహించనట్లేనా అని కిషన్ రెడ్డి అనుమానం వ్యక్తంచేశారు. మూసీ ప్రక్షాళన కోసం ఎంఐఎం నాయకుడు అక్బరుద్దీన్ తో లండన్ వరకు వెళ్లిన ముఖ్యమంత్రి.. ఒకసారి గుజరాత్ సబర్మతీ నది వద్దకు వెళ్తే సుందరీకరణ ఎలా చేయాలో అర్థమవుతుందని సెటైర్లు వేశారు. 15 శాతం ఉన్న మైనారిటీలకు రూ.2,200 కోట్లు కేటాయించారని, అదే 50 శాతానికి పైగా ఉన్న బీసీ సంక్షేమానికి రూ.8వేల కోట్లు మాత్రమే కేటాయించి బీసీలను మోసం చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. సాగునీటి ప్రాజెక్టులకు రూ. 28 వేల కోట్లు ఏమాత్రం సరిపోవని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కృష్ణానదిపై నిర్మించనున్న అనేక ప్రాజెక్టులను పూర్తిచేస్తామన్నారని, మరి నిధులు కేటాయించకుండా ప్రాజెక్టులు ఎలా పూర్తవుతాయో సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు కట్టడానికి మొత్తం రూ. 22 వేల కోట్లు అవసరమైతే.. రూ. 7,700 కోట్లు మాత్రమే కేటాయించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ లెక్కన ఎన్నికలకు ముందు కాంగ్రెస్ చేసినవన్నీ అబద్ధపు వాగ్ధానాలేననే భావన ప్రజల్లో వ్యక్తమవుతోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.




# రాష్ట్రాన్ని నడుపుతున్న వ్యక్తే ఒక క్రిమినల్

**మొదటిపేజీ తరువాయి**

మీదేస్తుందని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

**వాటి అమలు ఎలా సాధ్యం?**

రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో 420 హామీలకు కేవలం రూ.57వేల కోట్లు మాత్రమే కేటాయించిందని, మహాలక్ష్మి పథకానికే రూ.50వేల కోట్లకుపైగా ఖర్చు అవుతుందన్నారు. మిగతా వాటి అమలు ఎలా సాధ్యమని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో 420 హామీలకు కేవలం రూ.57వేల కోట్లు మాత్రమే కేటాయించిందని, మహాలక్ష్మి పథకానికే రూ.50వేల కోట్లకుపైగా ఖర్చు అవుతుందన్నారు. మిగతా వాటి అమలు ఎలా సాధ్యమని ప్రశ్నించారు.

**మిడిమిడి జ్ఞానంతో..**

మేడిగడ్డ గురించి తమకు పూర్తి అవగాహన ఉందని, కాంగ్రెస్ వాళ్లే మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారు.. అందుకే సందర్శిస్తున్నారు. సందర్శించనివ్వండి అని కేటీఆర్ అన్నారు. నిజానికి తెలంగాణ ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టు పెట్టిందే రేవంత్ రెడ్డి అని విమర్శించారు. కృష్ణా జలాలను కేఆర్ఎంబీకి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఈనెల 13న ఛలో నల్లగొండ కార్యక్రమాన్ని తీసుకున్నామని తెలిపారు. ఈ సభను విజయవంతం చేసేందుకు కృష్ణా బేసిన్ లోని ఉమ్మడి జిల్లాల ప్రజలు, నాయకులంతా కదిలి రావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

**కాళేశ్వరం గొప్పతనం వెళ్లి చూడండి**

కాంగ్రెస్ నేతలకు కాళేశ్వరం గురించి ఎలాంటి అవగాహన ఇంగిత జ్ఞానం లేదన్న ఆయన, ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనం గురించి తెలుసుకోవాలనుకుంటే అక్కడికి వెళ్లొచ్చని, చూసి నేర్చుకోవచ్చు అని సూచించారు. మేడిగడ్డ కట్టిందే కేసీఆర్ అని, కాళేశ్వరంలో వారికి ఓనమాలు కూడా తెలవదని విమర్శించారు. కాళేశ్వరం ద్వారానే ఈరోజు దేశానికి తెలంగాణ ధాన్యాగారంగా నిలుస్తున్నదని, దేశానికి అన్నపూర్ణగా మారిందన్నారు. ప్రాజెక్టులో ఏమైనా చిన్న చిన్న ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం సరిచేయాలన్నారు. మేడిగడ్డ వద్ద జరిగిన ఇబ్బందిని పట్టుకొని మెత్తం కాలేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా విఫలమైందనే కుటిల ప్రయత్నం చేస్తే అది సూర్యుడి మీద ఉమ్మేసినట్లే అని అన్నారు.

**తప్పులు జరిగితే బయటపెట్టాలి**

కాళేశ్వరం ప్రాజెక్టులో ఎక్కడైనా తప్పులు జరిగితే బయటపెట్టాలని, ఏ విచారణకైనా సిద్ధమని గతంలోని పదుల సార్లు చెప్పామని గుర్తుచేశారు. ఎవరిపైన అయినా చర్యలు తీసుకోవాలనుకుంటే తీసుకోవచ్చని, అధికారం ఆయన చేతిలో ఉందని పరోక్షంగా సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

# ఓటాన్ అకౌంట్ బడ్జెట్ రూ.2,75,891 కోట్లు

**మొదటిపేజీ తరువాయి**

అందించాలన్నదే మా లక్ష్యం.

**వాస్తవానికి దూరంగా గత బడ్జెట్**

గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి బడ్జెట్ వాస్తవానికి చాలా దూరంగా ఉంది. రాష్ట్రం రాబడిని అధికంగా చేసి చూపెట్టడం ద్వారా ఎన్నో పథకాలకు నిధులను కేటాయిస్తూ వచ్చారు. ఉదాహరణకు దళిత బంధు పథకానికి బడ్జెట్‌లో 17,700 కోట్ల రూపాయలు చూపిస్తే నిధులు మాత్రం ఒక్కపైసా ఖర్చు పెట్టలేదు. 202122 సంవత్సరానికి కాగ్ లెక్కల ప్రకారం షెడ్యూల్ కులాల అభివృద్ధికి డిమాండ్‌లో 4,874 కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేయలేదు. గిరిజను అభివృద్ధిలో 2,918 కోట్లు రూపాయలు ఖర్చు చేయలేదు. వెనుకబడిన తరగతుల అభివృద్ధిలో 1437 కోట్ల రూపాయలు ఖర్చు చేయలేదు. రైతులకు వడ్డీ లేని రుణాల కోసం కేవలం 201415 నుంచి 202324 వరకు 1,067 కోట్ల రూపాయలు బడ్జెట్ పెట్టి కేవలం 297 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. మహిళలకు 201415 నుంచి 202324 వరకు 7,848 కోట్ల రూపాయల బడ్జెట్ పెట్టి కేవలం 2,685 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు.

ఈ విధంగా సమాజంలో 90 శాతం జనాభా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళల కోసం గొప్పలు చెప్పుకోవడానికి పథకాలు బడ్జెట్ లో ఉన్నాయి తప్పితే వాటికి నిధులు విడుదల లేవు.ఈ సంప్రదాయానికి స్వస్తి పలికి మా ప్రభుత్వం వాస్తవానికి దగ్గరగా రాబడులు అంచనా వేసి దానికి అనుగణంగానే పథకాల కేటాయింపులు చేశామన్నరు. సరైన ప్రణాళికలతో అన్ని అడ్డంకులను అధిగమిస్తాం. అందులో ఎలాంటి సందేహం లేదు. ఇది మా ప్రభుత్వం అని ప్రజలు భావించే విధంగా బాధ్యతతో వ్యవహరిస్తాం. మా ఈ నిర్ణయానికి గతంలో జరిగిన తప్పులు, చేసిన అప్పులు, ఏ మాత్రం అడ్డం కావి అని అన్నారు



**ఆర్థిక మంత్రి ప్రసంగంలోని మరిన్ని ముఖ్యాంశాలు**

- త్వరలో 15 వేల మంది కానిస్టేబుళ్ల నియామకం పూర్తి చేస్తాం.
- త్వరలో మెగా డీఎస్సీ నిర్వహిస్తాం.
- టీఎస్‌పీఎస్సీ నిర్వహణ, అదనపు సిబ్బంది నియామకానికి రూ.40 కోట్లు
- గిగ్ వర్కర్ల సంక్షేమానికి సామాజిక భద్రత స్కీమ్ కింద రూ.5 లక్షల ప్రమాద బీమా.
- 'ప్రజావాణి'లో రెండు నెలల్లో వచ్చిన దరఖాస్తులు 43,054. ఇళ్ల కోసం వచ్చినవి 14,951
- దరఖాస్తుల పరిశీలన కోసం కలెక్టర్లు, శాఖాధిపతులకు పర్యవేక్షణ బాధ్యత
- ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వ తొలి ప్రాధాన్యత
- మహాలక్ష్మి పథకం కోసం ఆర్టీసీకి నెలకు రూ.300 కోట్లు చెల్లిస్తున్నాం
- ఆరోగ్యశ్రీకి అవసరమైన నిధులు అందిస్తాం
- గృహజ్యోతి ద్వారా అర్హులందరికీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- త్వరలో రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తాం
- దావోస్ పర్యటన ద్వారా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయి
- పీఎం మిత్ర నిధులతో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు మరింత అభివృద్ధి
- ప్రభుత్వం నుంచి 2 లెదర్ పార్కులు, రాష్ట్రం నలుమూలలా ఫార్మా క్లస్టర్లు ఏర్పాటు చేస్తాం
- డ్రై పోర్టులను అందుబాటులోకి తెచ్చేందుకు బృహత్ ప్రణాళిక
- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృత్రిమ మేధ ఉపయోగిస్తాం
- ఐటీ రంగంలో నైపుణ్యాభివృద్ధికి నూతన పాలసీ.. రాష్ట్ర నలుమూలలకు విస్తరించేందుకు ప్రణాళికలు
- ఐటీ విస్తరణకు అమెరికాలోని ఐటీ సర్వ్ సంస్థతో సంప్రదింపులు
- దేశంలోనే అత్యంత పటిష్ఠమైన ఫైబర్ నెట్‌వర్క్ కనెక్షన్లు ఉండేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం

## తెలంగాణను పునర్నిర్మించే బడ్జెట్



సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను పునర్నిర్మించే విధంగా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఉంది. తెలంగాణలో పదేండ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క తొలిసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా ఉంది. బీఆర్ఎస్ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పల కుప్పగా తయారు చేసింది. ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా జాగ్రత్తగా ఆదాయ వేయాలను ఆకలింపు చేసుకుంటూ ప్రజలకు ఏది అవసరమో దాన్ని గుర్తించి బడ్జెట్ను ప్రవేశపెట్టింది. అభివృద్ధి సంక్షేమానికి సమ ప్రాధాన్యమిచ్చింది. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేయడానికి అవసరమైన బడ్జెట్‌ను కేటాయించింది. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇండ్లు లేని వారికి ఇంటి స్థలం, స్థలమున్నవారికి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సాయం అందించడానికి బడ్జెట్‌లో రూ. 7, 7 4 0 కోట్లు ప్రతిపాదించడం సంతోషకరమన్నారు. – రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

## పేద ప్రజలకు ఉపయోగపడే తెలంగాణ బడ్జెట్



ఆరు గ్యారంటీ పథకాలకు బడ్జెట్ లో నిధులు కేటాయించడం సంతోషం. ప్రజా పాలన లో ప్రజా ఆకాంక్షలను నెరవేర్చే ప్రజలకు ఆమోదయోగ్యమైన జన రంజక బడ్జెట్ ఇది. తెలంగాణ రైతాంగాన్ని ఆదుకునేలా వ్యవసాయ, నీటిపారుదల శాఖలకు ఈ బడ్జెట్ లో అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం వల్ల రైతుల కండ్లలో ఆనందం వెల్లివిరియడం ఖాయం. పేద ప్రజలకు పక్కా గృహ నిర్మాణాల కోసం ఫండ్స్కేటాయించడం విద్యుత్, గృహజ్యోతికి స్పెషల్‌ఫండ్స్ కేటాయించడం వల్ల ప్రజా ఆమోద యోగ్యమైన ప్రభుత్వంగా పేర్కొనవచ్చు. తెలంగాణ రాష్ట్రం లో ఎస్సీ ఎస్టీ సంక్షేమం కోసం అధిక నిధులు కేటాయించడం వలన వెనకబడిన వర్గాల వారికి పెద్ద పీట వేసినట్లే. బడుగు బలహీనవర్గాలు బీసీ సంక్షేమం కోసం కూడా బడ్జెట్‌లో నిధులు కేటాయించడం చూస్తే బడుగు బలహీన వర్గాల ప్రజలు మెచ్చుకున్నట్లే. విద్యారంగం, యూనివర్సిటీలకు నిధులు కేటాయించడం చూస్తే విద్యార్థుల యువకుల భవిష్యత్‌కు భరోసా కల్పించినట్టే. ఈ విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా ప్రజా ప్రభుత్వం ప్రజా బడ్జెట్ ను రూపొందించింది.

– టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి

# రైతులకు 'మొండి చెయ్యే'

**మొదటిపేజీ తరువాయి**

అవసరం. బడ్జెట్‌లో 4 రూపాయలు కూడా కేటాయించలేదు.

కౌలు రైతులకు కూడా రైతు బీమా వర్తింపజేస్తామని కాంగ్రెస్ చెప్పిందని, అది అమలు చేయాలంటే రూ. 2 వేల కోట్లు ఖర్చవుతుందని అన్నారు. వరిసహా కాంగ్రెస్ ప్రకటించిన అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలంటే మరో 15 వేల కోట్ల రూపాయలు కావాలన్నారు. బడ్జెట్ కేటాయుంలో వాటి ఊసే లేదన్నారు. రాష్ట్రంలోని రైతులను ఆగం చేసే విధంగా కాంగ్రెస్ బడ్జెట్ ఉందన్నారు. బడ్జెట్‌లో కేటాయింపులే లేకుండా రైతు భరోసా, రైతు బీమా, పంటల బీమా, పంటల బోనస్‌కు నిధులు ఎలా ఇస్తారు?' అని హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురికాకతప్పదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబర్ 9వ తేదీనే రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని గొప్పగా ప్రకటించారని, రూ.2 లక్షల రుణమాఫీ చేయాలంటే రూ. 40,000 కోట్లు అవసరమన్నారు. రుణమాఫీకి బడ్జెట్‌లో రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు.



# బ్యాంకులను అప్పల ఊబిలో పడేసింది కాంగ్రెసే..

ప్రభుత్వ బ్యాంకులు అన్ని అప్పుల ఊబిలో కూరుకుపోవడానికి ముఖ్య కారణం కాంగ్రెస్ ప్రభుత్వమే అంటూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ముందు నుంచి కూడా కుటుంబ విధానాన్నే పాటించి దేశాన్ని సర్వనాశనం చేసిందని ఆమె ఆరోపించారు. కోల్సా స్కామ్, 2 జీ వంటి స్కామ్‌లలో దేశం కూరుకుపోయింది. యూపీఏ హయాంలో ఆర్థిక వ్యవస్థ 'ఫ్రాజిల్ 5' కేటగిరీ లోకి జారిపోయింది. గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ కుదేలైంది, మోడీ ప్రభుత్వం అభివృద్ధిలో పతాక స్థాయికి చేరుకుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ధ్వజమెత్తారు.లోక్ సభలో గతంలో యూపీఏ ప్రభుత్వం గురించి నిర్మలమ్మ ప్రవేశ పెట్టిన శ్వేతపత్రంలో ఈ విషయాలను పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభావంతో ప్రభుత్వ బ్యాంకింగ్ రంగం ఆర్థికంగా కుంగిపోయిందని తీవ్ర ఆరోపణ చేశారు.యూపీఏ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రెసిడెంట్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లను పిలిచి పొరుగువారికి, పారిశ్రామికవేత్తలకు రుణాలు ఇవ్వాలని ఆదేశించేది. రుణాలు యథాతథంగా పంపిణీ చేయడంతో బ్యాంకర్లు విసిగిపోయి చివరకు రుణాలు ఇవ్వడం మానుకోవాల్సి వచ్చింది.కాంగ్రెస్, ఫోన్ బ్యాంకింగ్ కారణంగా ప్రభుత్వ బ్యాంకులు తీవ్రంగా నష్టపోయినట్లు ఆమె వివరించారు. 1976లో అప్పటి స్టేట్ బ్యాంక్ ఛైర్మన్ ఆర్. తల్వార్ . కాంగ్రెస్ ఆదేశాలతో పారిశ్రామిక వేత్తకు రుణం ఇవ్వడానికి నిరాకరించారు.దీంతో ఆగ్రహించిన కాంగ్రెస్ పెద్దలు ఆయన్ని పదవి నుంచి తొలగించారని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.కాంగ్రెస్ హయాంలో ఉన్న పర్యావరణ మంత్రి నటరాజన్ అవినీతికి పాల్పడ్డారని నిర్మలా సీతారామన్ అన్నారు. కాంగ్రెస్ హయాంలో పర్యావరణ పన్ను కూడా విధించారని ఆమె తెలిపారు.

**సోనియా గాంధీ "సూపర్ ప్రధాని"!**

యూపీఏ ప్రభుత్వం నాయకత్వరహితంగా ఉండేది. సోనియా గాంధీ సూపర్ ప్రధాని (Super గా వ్యవహరించారు. ఆమె అత్యవసర సలహా కమిటీని నియమించారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు, 710 ప్రభుత్వ ఫైళ్లను 'సత్తాగత' వెలుపల యాక్సెస్ చేశారు. సోనియా గాంధీ ప్రభుత్వమా? బయటి పవర్ సెంటర్లు, పెద్ద మోసాల వల్లే ఇలాంటి ఘటనలు యూపీఏ హయాంలో చాలా జరిగాయని నిర్మల ఆరోపించారు.



# ఆటో డ్రైవర్ నరేష్ కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**నాచారం,విశాలభారతి:**

ఆటో డ్రైవర్ నిమ్మగళ్ళ నరేష్ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ,కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లు నరేష్ కుటుంబాన్ని పరమర్శించి నరేష్ తల్లిదండ్రులు నిమ్మగళ్ళ జ్యోతి, నిమ్మగళ్ళ గోపాల్ కి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం యాభై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య నాయకులు జేరిపోతుల భాస్కరు, శ్రీనివాస్ పొన్నాల మహేందర్ మూర్తి రాజు, కోరేపాక అంజి, దొంతుల శ్రీనివాసు, భూపతి అశోక్ తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు



# కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు

**బాల్కొండ, విశాల భారతి:** కాలువ నిర్మాణానికి నిధులను బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ మంజూరు చేయించారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని ముసలమ్మ చెరువు నుండి పంటపొలాలను పారించే కాలువ ఎస్సీ కాలనీ మధ్య నుండి పారుతుంది. ఆ కాలువ చెడిపోవడంతో వర్షాకాలం కాలనీలోని చాలా మంది ఇళ్ళకు నీరు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సమస్య గురించి తెలియగానే ముత్యాల సునీల్ కుమార్ నేరుగా వెళ్ళి ఆ సమస్యను పరిశీలించారు. చెడిపోయిన కాలువను పునర్నిర్మించాల్సిన అవసరం ఉందని గ్రహించిన సునీల్ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలసి సమస్యను వివరించారు. వెంటనే స్పందించిన మంత్రి ఆ కాలువ నిర్మాణానికి కావలసిన నిధులను మంజూరు చేశారు.

విశాలభారతి
తెలుగు దిన పత్రిక

AP NEWS
ఆంధ్రప్రదేశ్ న్యూస్

vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com

3

ఆదివారం,
22.10. 2023
హైదరాబాద్

# సీఎం జగన్‌కు హోదా తేవడం చేతకాదు

- ఏపీసీసీ చీఫ్ షర్మిల విమర్శలు
- గిరిజనులకు జగన్ ప్రభుత్వం అన్యాయం
- చింతపల్లి సభలో తొలి అభ్యర్థి ప్రకటన



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఏపీసీసీ చీఫ్‌గా నియామకం అయిన తరువాత వైఎస్ షర్మిల ఏపీ రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తున్నారు. సొంత అన్న, సీఎం జగన్‌నే టార్గెట్‌గా చేసుకుని సంచలన కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా అల్లూరి జిల్లా చింతపల్లిలో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభలో పాల్గొన్న ఏపీసీసీ చీఫ్ షర్మిల.. సీఎం జగన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఇప్పటి ప్రభుత్వాలకు బాక్సైట్ తవ్వకాల మీద శ్రద్ధ గిరిజనుల అభివృద్ధి మీద లేదని విమర్శించారు. బాక్సైట్ తవ్వకాల కోసం పెద్ద పెద్ద రోడ్లు వేస్తున్నారని.. గిరిజన ప్రాంతాల్లో ఇప్పటికీ కనీసం త్రాగునీటి సౌకర్యం లేదని అన్నారు. గిరిజన యువకులకు అసలు ఉద్యోగాలే లేవని.. లక్షల మంది గిరిజన బిడ్డలకు ప్రభుత్వాలు అన్యాయం చేశాయన్నారు. జీవో3 రద్దుతో ఆదివాసీల హక్కులు హరించబడ్డాయన్నారు. వారి ఉద్యోగాలు వారికి రాకుండా పోయాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జీవో3ని అమలు చేస్తామన్నారు. గిరిజనుల హక్కుల కోసం సుప్రీం కోర్టుకు వెళ్లి అయినా పోరాడుదామని అన్నారు వైఎస్ షర్మిల. 1/70 యాక్ట్ విషయంలో గిరిజనుల పక్షాన పోరాడుతామన్నారు. ప్రత్యేక హోదా వచ్చి ఉంటే గిరిజన ప్రాంతాలు బాగుపడేవన్నారు. ఎన్నికల ముందు 25 ఎంపీలు గెలిపిస్తే ప్రత్యేక హోదా తీసుకువస్తామని జగన్ చెప్పారని, అధికారంలోకి వచ్చాక కనీసం ఒక్కసారి కూడా పోరాటం చేయలేదని విమర్శించారు. హోదా తేవడం చేతకాలేదు కానీ.. సోషల్ మీడియాలో తన ప్రత్యర్థులపై తప్పుడు ప్రచారాలు మాత్రం చేస్తారని ఫైర్ అయ్యారు. ఏపీకి ప్రత్యేక హోదా రావాలని, హోదా తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చారని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటారని స్పష్టం చేశారు వైఎస్ షర్మిల. చింతపల్లిలో జరిగిన భారీ బహిరంగ సభ వేదికగా పీసీసీ చీఫ్ షర్మిల కీలక ప్రకటన చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ తొలి అభ్యర్థిని ప్రకటించారు. పాడేరు అభ్యర్థిగా వంతల సుబ్బారావు పేరును ప్రకటించారు వైఎస్ షర్మిల. ఏపీకి న్యాయం జరగాలంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిందేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# వైసీపీ నాయకుల చెంప పగలగొట్టండి

- అనకాపల్లిలో పర్యటనలో నాగబాబు వ్యాఖ్యలు
- వైసీపీ పాలనలో గుప్పుమంటున్న గంజాయి
- వైసీపీ నాయకులను జైలుకు పంపడం ఖాయం



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జనసేన నేతలు సైతం దూకుడు పెంచుతున్నారు. ముఖ్యంగా జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు.. అధికార పార్టీ నేతలపై ఫైర్ అవుతున్నారు. తాజాగా అనకాపల్లిలో పర్యటించిన నాగబాబు స్థానిక మంత్రిపై సంచలన ఆరోపణలు చేశారు. గంజాయి అక్రమ రవాణాలో స్థానిక మంత్రికి ప్రమేయం ఉందని, ఆ మంత్రి పేరు పలికితే తన నోరే పాడైపోతుందని వ్యాఖ్యానించారు. ఓట్లు అడగడానికి వచ్చే వైసీపీ నాయకులను చెంప పగలగొట్టి కాలర్ పట్టుకుని తమ ప్రాంతానికి ఏం చేశారని ధైర్యంగా అడగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎక్కడ గంజాయి దొరికిన ఏజెన్సీ ప్రాంతాన్నే చూపిస్తున్నారని, ఇది చాలా బాధాకరం అన్నారు. ప్రజలకు నష్టం కలిగించి వారిని, భూ కబ్జాలు చేసే వారిని జనసేనటీడీపీ అధికారంలోకి వచ్చాక చెవులు మెలేసి మరి జైలుకు పంపుతామని అన్నారు నాగబాబు. యువతీ యువకుల కోసం ప్రతి నియోజకవర్గంలో 500 ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత జనసేన తీసుకుంటుందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 35 వేల మంది మహిళలు మాయమయ్యారని, వారిలో ఇంకా 25 వేలు మంది ఎప్పటికీ దొరకలేదన్నారు. దీనిపై సీఎం జగన్ పోలీసులతో ఒక సమీక్ష అయినా నిర్వహించరా? అని ప్రశ్నించారు నాగబాబు. జనసేనటీడీపీ అధికారంలోకి వచ్చాక లా అండ్ ఆర్డర్ కఠినం చేస్తామని, తప్పు చేసిన వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పిల్లలు, యువత భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని జనసేనటీడీపీ కూటమికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని నాగబాబు పిలుపునిచ్చారు. వైసీపీ కంటే మెరుగైన సంక్షేమ పథకాలతో పాటు, అందరికీ ఉచిత విద్య వైద్యం అందించడమే తమ లక్ష్యం అని చెప్పారు. జనసేన, టీడీపీ బలపరిచిన అభ్యర్థులకు ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల ఎంపిక టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ చూసుకుంటారని చెప్పారు. సీఎం జగన్ ఒక సైకో అని, అద్భుత నటుడు అంటూ నాగబాబు ఫైర్ అయ్యారు. జంగారెడ్డి గూడెంలో మిథనాయిల్ తాగి 35 మంది చనిపోతే.. జగన్ మాత్రం వారిది సహజ మరణం అని చెప్పడం అన్యాయం అన్నారు. ఓట్ల కోసం మనుషులను కులాల వారీగా విడదీస్తున్నారని, వైసీపీ నాయకులు ఓటర్లను ప్రాణం ఉన్న మనుషులుగా గుర్తించాలన్నారు.

# పొత్తులపై క్లారిటీ ఇచ్చిన పవన్ కల్యాణ్

- టీడీపీతో పొత్తు పెట్టుకుంటున్న జనసేన
- పార్టీ విధానాలకు భిన్నంగా పొత్తులపై వ్యాఖ్యలు చేయవద్దు
- పార్టీ నేతలు భావోద్వేగ ప్రకటనలు చేయవద్దు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ రాజకీయ పొత్తులపై జనసైనికులకు హితోపదేశం చేశారు. రాష్ట్ర విస్తృత ప్రయోజనాల కోసమే పొత్తులు అని పేర్కొన్నారు. పొత్తులపై పార్టీ విధానాలకు భిన్నంగా వ్యాఖ్యానాలు వద్దు అని స్పష్టం చేశారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "జన హితానికి, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి జనసేన పార్టీ ప్రథమ ప్రాధాన్యం ఇస్తుంది. విస్తృతమైన రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఏపీ సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పొత్తుల దిశగా ముందుకు వెళుతున్నాం. ప్రస్తుతం పొత్తులకు సంబంధించిన చర్చలు కొనసాగుతున్న ఈ దశలో జనసేన పార్టీ నేతలు భావోద్వేగాలతో ఎలాంటి వ్యాఖ్యానాలు చేయొద్దు. పార్టీ విధానాలకు భిన్నమైన అభిప్రాయాలను ప్రచారం చేయవద్దు. ఇటువంటి ప్రకటనల వల్ల రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించినవారవుతారు. ఇందుకు సంబంధించిన అభిప్రాయాలు, సలహాలు ఏవైనా ఉంటే నా రాజకీయ కార్యదర్శి పి.హరిప్రసాద్ దృష్టికి తీసుకురావొచ్చు. తద్వారా మీ ఆలోచనలు, భావోద్వేగాలు పార్టీకి చేరతాయి. పార్టీ విధానాలకు భిన్నంగా పొత్తులపై ప్రకటనలు చేసే నాయకుల నుంచి వివరణ తీసుకోవాల్సిందిగా ఇప్పటికే పార్టీ కేంద్ర కార్యాలయానికి స్పష్టత ఇచ్చాను. పొత్తుకు విఘాతం కలిగించాలని ఎవరు ప్రయత్నించినా వారిని ప్రజలు గమనించకమానరు. ప్రజలు స్థిరత్వాన్ని కోరుకుంటున్నారు. ఈ సమయంలో పార్టీ శ్రేణులంతా అప్రమత్తంగా ఉండడం అవసరం" అని పవన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# బాపట్ల తీరంలో భయం భయం..!

- ఒడ్డుకు కొట్టుకు వచ్చిన మృతదేహాలు
- రెండు రోజుల్లో రెండు మృతదేహాలు లభ్యం
- మృతదేహాలను చీరాల ఆస్పత్రికి తరలింపు




**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** సందర్శకులతో సందడిగా ఉండాల్సిన బీచ్‌లలో వరుసగా మృతదేహాలు కొట్టుకొస్తుండటంతో స్థానికులు, టూరిస్టులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. బాపట్లజిల్లా వాడరేవు, రామాపురం సముద్రతీరాల్లో రెండు రోజుల వ్యవధిలో రెండు మృతదేహాలు కొట్టుకొచ్చాయి.కొట్టుకొచ్చాయా bలేక కొట్టి చంపేశారా? అన్న అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. మృతదేహాలపై గాయాలు ఉండటం ఈ అనుమానాలకు మరింత ఊతమిస్తున్నాయి. దీంతో పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.చీరాల మండల పరిధిలోని వాడరేవు సముద్ర తీరంలో మూడు రోజుల క్రితం ఓ గుర్తు తెలియని మృతుదేహం ఒడ్డుకు కొట్టుకోచ్చింది. మృతదేహాన్ని చూసిన మత్స్యకారులు పోలీసులకు సమాచారం అందించారు. ఒడ్డుకు కొట్టుకొచ్చిన మృతదేహం వయస్సు సుమారు 50 ఏళ్లు ఉంటాయని అంచనా వేస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎక్కడో చంపి ఇక్కడకు తీసుకొచ్చి ఒడ్డుపై వేశారా? లేక సముద్రంలో పారేశారా? అన్న కోణంలో విచారిస్తున్నారు. మృతదేహంపై ఉన్న గాయాలను బట్టి చూస్తే.. హత్య చేసి ఉంటారని అనుమానిస్తున్నారు. మరోవైపు, రెండు రోజుల క్రితం వాడరేవు పక్కనే ఉన్న రామాపురం సముద్రతీరంలో మరో వ్యక్తి మృతదేహం లభ్యం అయింది. ఈ మృతదేహం కూడా ఒడ్డుపై పడి ఉంది. మృతదేహాన్ని గమనించిన మత్స్యకారులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. విచారణ చేపట్టిన పోలీసులకు మృతదేహం చీరాల ప్రాంతానికి చెందిన న్యాయవాది చెన్నుపాటి నాగేశ్వరరావుదిగా గుర్తించారు. మృతుడు నాగేశ్వరరావు ఆత్మహత్యకు పాల్పడ్డాడ లేక ప్రమాదవశాత్తు చనిపోయాడా అన్నది తేలాల్సిఉంది. నాగేశ్వరరావును కూడా ఎక్కడో చంపి ఇక్కడకు తీసుకొచ్చి పడేశారా అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పవన్ టీడీపీతో కాపురం చేస్తున్నాడు

- పవన్ కల్యాణ్ పై మంత్రి చెల్లుబోయిన విమర్శనాస్త్రాలు
- చంద్రబాబు కోసం పాటుపడుతున్న పవన్
- పవన్ కు ఆశయం లేదు ఆశ మాత్రమే ఉంది



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ జనసేనాని పవన్ కల్యాణ్ పై విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రశ్నించాలన్న ఆశయంతో పార్టీ పెట్టిన వ్యక్తి పవన్.. ఎక్కడ ప్రశ్నించాడు? ఎవరిని ప్రశ్నించాడు? అంటూ నిలదీశారు. ప్రజలను మోసం చేసిన చంద్రబాబుకు కొన్ని ఉత్తుత్తి ప్రశ్నలు వేశాడని తెలిపారు. ప్రశ్నిస్తానని పార్టీ పెట్టిన పవన్.. చివరికి ప్రజలే అతడిని ప్రశ్నించే స్థాయికి దిగజారిపోయాడని వ్యాఖ్యానించారు. ఈ రాష్ట్రాన్ని లూటీ చేసినవాడి కోసం, ఈ రాష్ట్ర ప్రజలు దగా పడడానికి కారణమైన వ్యక్తి కోసం పాటుపడుతున్న పవన్‌కు ఆశయం లేదని, ఆశ మాత్రం ఉందని అన్నారు. ఒకసారి బీజేపీతో కలుస్తాడు. టీడీపీతో కాపురం చేస్తాడు. ఆశయం లేకుండా కేవలం ఆశతో పార్టీ పెట్టి కుప్పకూలిపోయాడని ఎద్దేవా చేశారు. ఒక ఆశయంతో పార్టీ పెట్టడం అంటే ఏమిటో జగన్ మోహన్ రెడ్డి చేసి చూపించాడని, ఈ నాలుగున్నరేళ్లలో జగన్ పాలన చూస్తే ఆ విషయం అర్థమవుతుందని మంత్రి వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు పాలనలో అన్ని వర్గాలు మోసపోయాయని, అలాంటి మోసగాడికి పవన్ కల్యాణ్ సహకరిస్తున్నాడని విమర్శించారు. పవన్ కల్యాణ్ గనుక తన వ్యాఖ్యల వీడియో చూసి ఒక్కసారి తనను తాను ప్రశ్నించుకోవాలని అన్నారు.

# అవినీతికి రారాజు సీఎం జగన్

- పార్లమెంటులో మాట్లాడిన ఎంపీ రామ్మోహన్ నాయుడు
- పార్లమెంటులో శ్వేతపత్రం విడుదల చేసిన నిర్మలా సీతారామన్
- అవినీతి యువరాజు ఆస్తులు ఏడేళ్లలో పెరిగిపోయాయి



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** టీడీపీ యువ ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు లోక్ సభలో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ విడుదల చేసిన శ్వేతపత్రంపై మాట్లాడారు. 2014కి ముందు జరిగిన అవినీతి గురించి శ్వేతపత్రం విడుదల చేశారని, కానీ, అత్యధికంగా అవినీతి జరిగిన ఆంధ్రప్రదేశ్ గురించి శ్వేతపత్రంలో ప్రస్తావించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని రామ్మోహన్ నాయుడు అన్నారు. అవినీతికి రారాజు అనదగ్గ వ్యక్తి 2004 నుంచి 2014 వరకు ఏపీని పాలించారని, ఆ సమయంలోనే అవినీతి యువరాజు రాజకీయాల్లోకి వచ్చారని పరోక్ష వ్యాఖ్యలు చేశారు. 2004లో ఆ యువరాజు ఆస్తులు రూ 1.70 కోట్లు మాత్రమేనని, కానీ 2004 నుంచి 2011 మధ్యలో ఆయన ఆస్తులు రూ.356 కోట్లకు పెరిగాయని రామ్మోహన్ నాయుడు వివరించారు. కేవలం ఏడేళ్లలోనే ఆయన ఆస్తులు అంతగా ఎలా పెరిగాయో తెలుసుకునేందుకు ఈ సభలో అందరూ ఆసక్తిగా ఉన్నారని వ్యాఖ్యానించారు. ఈడీ, ఐటీ, సీబీఐ కూడా ఇదెలా జరిగిందో తెలుసుకోవాలని కుతూహలంగా ఉన్నాయని రామ్మోహన్ నాయుడు వ్యంగ్యం ప్రదర్శించారు. అందుకే ఆయనపై 32 కేసులు నమోదు చేశాయని, రూ.43 వేల కోట్ల మేర అటాచ్ చేశాయని వివరించారు. ఏపీ ప్రజలు నాడు అవినీతికి వ్యతిరేకంగా ఓటు వేసి చంద్రబాబును సీఎంగా ఎన్నుకున్నారని, కేంద్రంలో నరేంద్ర మోదీని ప్రధానమంత్రిగా ఎన్నుకున్నారని అన్నారు. 2014 నుంచి 2019 వరకు ఏపీలో ఒక్క అవినీతి కేసు కూడా నమోదు కాలేదని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. కానీ, 2019లో ఒక ఫస్ట్ క్లాస్ స్టూడెంట్ అధికారంలోకి వచ్చారని... మాఫియాను లీగలైజ్, సెంట్రలైజ్ చేశారని విమర్శించారు. ఇప్పటిరోజుల్లో ఒక టీ తాగినా గూగుల్ పే ద్వారా చెల్లించవచ్చు... కానీ ఏపీలో మద్యాన్ని యూపీఐ చెల్లింపులతో, కార్డుతో కొనుక్కోలేం... రసీదు కూడా పొందలేం... దీన్నిబట్టి మద్యంలో ఎంత అవినీతి సొమ్మును సృష్టిస్తున్నారో ఆలోచించవచ్చు అని వివరించారు. మొత్తం ఇసుకను ఒక్క కంపెనీకే అప్పగించారని ఆరోపించారు.



# ఘోర రోడ్డు ప్రమాదం.. ఆరుగురు దుర్మరణం

- కావలి ముసునూరు టోల్‌ప్లాజా వద్ద ఘటన
- ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును ఢీకొట్టిన లారీ
- 15 మందికి గాయాలు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో ఆరుగురు దుర్మరణం చెందగా.. 15మందికి పైగా తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన కావలి ముసునూరు టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం అర్ధరాత్రి దాటక 2 గంటల సమయంలో జరిగింది. ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును లారీ ఢీకొట్టింది. ఆగి ఉన్న లారీని వెనుకనుంచి వస్తున్న.. ముందు ఆగిఉన్న మరో లారీని ఢీకొట్టింది. దీంతో ముందున్న లారీ.. అదే సమయంలో ఎదురుగా బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు ఆసుపత్రిలో మరణించారు. 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. రెండు లారీల డ్రైవర్లు, బస్సు డ్రైవర్, మరో ముగ్గురు ప్యాసింజర్లు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనలో బస్సు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జు అయింది. సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనాస్థలానికి చేరుకొని సహాయ చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. చెన్నై వైపు వెళుతున్న రెండు లారీలు ఒకదాన్ని ఒకటి ఢీకొట్టుకుని ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టడంతో ఈ ఘోర ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఓ ప్రముఖ ట్రావెల్స్ కు చెందిన బస్సు చెన్నై నుంచి హైదరాబాద్ వస్తుండగా ఈ ఘటన జరిగింది. మరి కొన్ని గంటల్లో హైదరాబాద్ చేరుకుంటామనగా.. ఈ ఘటన జరగడంతో బాధితుల కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

# కాంగ్రెస్ టికెట్లకు యమ గిరాకీ..?

- కాంగ్రెస్‌లో నయా జోష్
- కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు నేతలు క్యూ
- దరఖాస్తు గడువు ఫిబ్రవరి 29 వరకు పెంపు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** రాజకీయ ముఖచిత్రంలో కాంగ్రెస్ అనే పార్టీ అసలు వుందా? లేదా? అన్నట్టుగా ఉండే ఇన్నాళ్లు పరిస్థితి. అలాంటిది ఇప్పుడు రాష్ట్ర కాంగ్రెస్‌లో నయా జోష్ కనిపిస్తోంది. మేమూ ఉన్నామూ రేస్‌లో అని పదేళ్ల తర్వాత చెయ్యేత్తి చెప్పేస్తున్నారు కాంగీయులు. గత రెండు పర్యాయాలు ఎన్నికల ప్రచార సామాగ్రి తీసుకెళ్లడానికి కూడా ఎవరూ ముందుకు రాలేదు. కానీ ఇప్పుడు సీన్ ఛేంజ్. మిగతా పార్టీల్లా కాంగ్రెస్ తోటలోనూ టికెట్ల కోసం పోటీ ఊటలా పెరుగుతోంది. అవును, ఏపీలో కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు నేతలు క్యూ కడుతున్నారు.. ఎంపీ, ఎమ్మెల్యే టికెట్ల కోసం పెద్దఎత్తున దరఖాస్తులు చేసుకుంటున్నారు ఆశావహులు. ఊహించనిదానికంటే ఎక్కువగా అప్లికేషన్లు వచ్చిపడుతున్నాయ్. ఇప్పటివరకు దాదాపు 9వందల అప్లికేషన్లు వచ్చాయ్. 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 793మంది .25 పార్లమెంట్ నియోజకవర్గాలకు 105మంది అప్లయ్ చేసుకున్నారు. ఇంకా దరఖాస్తులు వెల్లువలా వస్తూనే ఉన్నాయ్. చెయ్యి గుర్తుపై పోటీ చేయాలనే ఉత్సాహంతో దరఖాస్తుల కౌంట్ వెయ్యి మార్క్‌ను టచ్ చేసిందట. టికెట్ కావాలా నాయనా అని రిక్వెస్ట్ చేయాల్సిన అవసరం లేకుండా అప్లికేషన్‌లు రావడంతో చాన్నాళ్ల తరువాత ఒకింత కళ వచ్చింది. ఇది ఎవరికి కలవరమో ? ఎవరి కలవరమో ! ఏదైతేనేమ్ ఆశావహుల సంఖ్య పెరగడంతో దరఖాస్తుల గడువును ఈ నెల 29 వరకు పొడిగించింది కాంగ్రెస్.



# వచ్చే ఎన్నికల్లో రోజా క్లీన్ బౌల్డ్

- డైమండ్ రాణిపై చాలా ఆరోపణలున్నాయన్న పృథ్వీరాజ్
- ఫట్ మని ఎగిరిపోయే వికెట్ రోజాదేనని వ్యాఖ్యలు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** టాలీవుడ్ నటుడు, జనసేన నేత పృథ్వీరాజ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో మొదట ఓడిపోయేది రోజానే అని స్పష్టం చేశారు. ఫట్ మని ఎగిరిపోయే వికెట్ ఆమెదేనని, రోజా క్లీన్ బౌల్డ్ కావడం ఖాయమని జోస్యం చెప్పారు. డైమండ్ రాణిపై చాలా ఆరోపణలు ఉన్నాయని, జనసేనటీడీపీ మిశ్రమ ప్రభుత్వం వచ్చాక విచారణ జరిపిస్తామని పృథ్వీరాజ్ అన్నారు. గతంలో రోజా చేసిన అసందర్భ వ్యాఖ్యలకు తగిన శాస్తి జరుగుతుందని స్పష్టం చేశారు.శ్రీకాకుళం నుంచి శ్రీకాళహస్తి వరకు జనసేనటీడీపీ కూటమికి 136 అసెంబ్లీ స్థానాలు, 21 పార్లమెంటు స్థానాలు రావడం ఖాయమని పేర్కొన్నారు.

# ఇంజెక్షన్ వికటించి ఏడుగురు చిన్నారులకు అస్వస్థత

- మచిలీపట్నంలోని సర్వజన ప్రభుత్వ ఆస్పత్రిలో ఘటన
- చిన్నారులకు విపరీతమైన చలి, జ్వరం
- ఐసీయూకు తరలించి వైద్యం



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి**: ప్రభుత్వ ఆసుపత్రి పిల్లల విభాగంలో ఇంజెక్షన్ వికటించి ఏడుగురు చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని సర్వజన ప్రభుత్వ ఆస్పత్రి పిల్లల విభాగంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఆసుపత్రి పిల్లల విభాగంలో మొత్తం 15 మందికి చికిత్స పొందుతున్నారు. వార్డులోని చిన్నారులకు రోజూ మాదిరిగానే ఆసుపత్రి సిబ్బంది శుక్రవారం రాత్రి ఇంజెక్షన్ చేశారు. ఇంజక్షన్ చేసిన అర గంట తర్వాత చిన్నారులకు విపరీతమైన చలి, జ్వరం రావడం గమనించిన వైద్యులు వెంటనే అప్రమత్తమయ్యారు. వీరిలో ఏడుగురి పరిస్థితి విషయమించడంతో ఐసీయూకు తరలించి వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం అశ్వస్థతకు గురైన పిల్లల పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

# రంగులు మార్చిన జగన్

- సీఎం జగన్ పై జానీ మాస్టర్ సంచలన వ్యాఖ్యలు
- రూపాయికే ఇల్లు అని చెప్పిన జగన్ చివరకు శఠగోపం పెట్టారు
- అనిల్ కుమార్ యాదవ్ గ్రాఫ్ పడిపోయింది



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** టాలీవుడ్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ ఇటీవలే జనసేనలో చేరిన సంగతి తెలిసిందే. తాజాగా నెల్లూరులో ఆయన మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. జగన్ ప్రభుత్వంలో పేదల సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని అన్నారు. రూపాయికే ఇల్లు అని చెప్పి చివరకు శఠగోపం పెట్టారని దుయ్యబట్టారు. గత టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన ఇళ్లను లబ్ధిదారులకు ఇచ్చినా... అద్దె ఇళ్లలో అవస్థలు తప్పేవని చెప్పారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత పరిస్థితి మొత్తం రివర్స్ అయిందని అన్నారు. రంగులు మార్చిన జగన్ తన అసలు రంగు బయట పెట్టుకున్నారని చెప్పారు. ఇళ్లు ఇప్పించండని పేదలు మొరపెట్టుకుంటున్నా.. నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ పట్టించుకోవడం లేదని విమర్శించారు. అనిల్ గ్రాఫ్ పడిపోవడంతోనే ఆయనను గుంటూరు జిల్లాకు జగన్ పంపించారని ఎద్దేవా చేశారు. టిడ్కో ఇళ్లు ఇచ్చేంత వరకు పోరాడుతానని చెప్పారు.

# రియాల్టీకి హైదరాబాద్ ఆశాకిరణం





**మినీ ఇండియాను తలపించే హైదరాబాద్ నగరం పెట్టుబడులకు స్వర్గధామంగా నిలుస్తున్నది. ఐటీ, ఫార్మా, ఉత్పత్తి, బయోటెక్నాలజీ రంగాలతోపాటుగా రియల్ ఎస్టేట్‌కు డెస్టినీగా మారుతుంది. త్వరలో రానున్న పార్లమెంటరీ ఎన్నికలతో ప్రస్తుతం మార్కెట్ స్తబ్ధుగా ఉన్నప్పటికీ... వచ్చే ఆర్థిక సంవత్సరం హైదరాబాద్ నగర రియాలిటీలో పెట్టుబడులు ఊహకందనీ స్థాయిలో పెరగనున్నాయి. ఇప్పటికే వాయువేగంతో విస్తరిస్తున్న హైదరాబాద్ నగర పరిధి, అందుకు అవసరమైన మౌలిక వసతులు, అందుబాటులోకి వస్తున్న రెసిడెన్సియల్, కమర్షియల్ ప్రాజెక్టులతో ఈ రంగంలో పెట్టుబడులకు ఆశాకిరణంలా హైదరాబాద్ ఎదుగుతోంది.**



## దేశంలోని అన్ని మెట్రో నగరాలకు సమానంగా రియాల్టీలో ఎదుగుదల

## మెరుగైన మౌలిక వసతులు, పెట్టుబడులతో మార్కెట్‌కు సానుకూలం

## రియాలిటీ రంగంలో విశ్వనగరానికి పుష్కళమైన పెట్టుబడులు

## వచ్చే ఏడాదిలో రియల్ ఎస్టేట్ లీడర్‌గా గుర్తింపు

**విశాలభారతి, హైదరాబాద్ :**

నగరం చుట్టూరా ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు, విశాలమైన మెట్రోపాలిటన్ ప్రాంతం, వేగవంతమైన అభివృద్ధి, నలువైపులా ప్రధాన ఆర్థిక మండలాలు, వీటితో ప్రధాన నగరానికి అనుసంధానం చేసేలా రవాణా సదుపాయాలే హైదరాబాద్‌ను ఆకర్షణీయమైన పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చుతున్నది. ప్రవాహం వల్ల వస్తున్న పెట్టుబడులు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలను పెంచుతున్నాయి. దీంతోనే రియల్ ఎస్టేట్ కూడా ప్రభావితం అవుతుండగా, ఈ రంగంలో హైదరాబాద్ ప్రధాన వేదికగా నిలుస్తున్నది. దేశంలోని ముంబై, పుణే, ఢిల్లీ, బెంగుళూరు వంటి మెట్రో నగరాలకు ధీటుగా అభివృద్ధి చెందుతుంది. రియల్ ఎస్టేట్ రంగంలో దేశానికి అత్యంత ఆశాజనకమైన ప్రాంతంగా దూసుకుపోతుంది. వీటితోపాటు పుష్కళమైన శ్రామిక శక్తి వనరులతో దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో తనవంతు పాత్రను హైదరాబాద్ పోషిస్తున్నది. ముంబై, ఢిల్లీఎన్‌సిఆర్ వంటి మెట్రో నగరాలు వ్యాపారాలకు కేంద్రంగా ఉన్నందున ఇప్పటి వరకు గరిష్ట లావాదేవీలను పొందుతున్నాయి. అదే తరహాలో పారిశ్రామిక రంగంలో శరవేగంగా విస్తరిస్తున్న కంపెనీలతో ఇతర మెట్రో నగరాల మార్కెట్లకు హైదరాబాద్ గట్టిపోటినిస్తోంది. దేశంలోనే అత్యంత ఆశాజనకమైన రియల్ ఎస్టేట్ డెస్టినేషన్‌గా మారనుంది. ఇటీవల వెల్లడించిన ఎన్నో రియల్ ఎస్టేట్, పారిశ్రామికల నివేదికల్లో పొందుపరిచిన గణాంకాలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తుండగా... 2024లో హైదరాబాద్, ముంబై, పుణేలతోపాటు రియల్ ఎస్టేట్ రంగంలో వృద్ధిని సాధిస్తుంది. 2024 చివరి నాటికి నగరంలో రియల్ ఎస్టేట్ తారాస్థాయికి చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**కొత్త ప్రాజెక్టులలో వృద్ధి....** గడిచిన రెండేళ్లలో ఇన్వెంటరీ పెరుగుతూనే ఉంది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో హైదరాబాద్‌లో అమ్ముడుపోని రెసిడెన్షియల్ యూనిట్ల సంఖ్య 35,000గా ఉంది, అయినప్పటికీ నగరంలో కొత్త ప్రాజెక్టుల లాంచింగ్‌లూ ఏమాత్రం ఆగలేదు. తెలంగాణలో సులభతరమైన పారిశ్రామిక విధానాలు, ఐటీ పాలసీ వంటి ప్రోత్సాహకరమైన కార్యక్రమాలతో నగరం పెట్టుబడులను ఆకర్షిస్తూనే ఉన్నాయి. దీంతో పరోక్షంగా రియల్ ఎస్టేట్ మార్కెట్‌లోకి పెట్టుబడులు వస్తున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్‌లోని హౌసింగ్ ప్రాజెక్టుల సంఖ్య వచ్చే రెండున్నర ఏళ్లలో 1.3 లక్షలకు పైగా గృహ నిర్మాణాలు ఉంటాయనే అంచనా ఉండగా, ఇవన్నీ వచ్చే ఏడాది కాలంలో స్థిరాస్తి కొనుగోళ్లను ప్రోత్సహిస్తూనే ఉంటాయి. 2023లో ఏడాదిలో 4.03 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో 21% వాటాతో నికర ఆఫీస్ స్పేస్ వినియోగంతో హైదరాబాద్ రెండవ స్థానంలో నిలిచింది. అదేవిధంగా అదనంగా మరో 8.2 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండే ఆఫీస్ స్పేస్ మార్కెట్లోకి వచ్చింది. ఇదీ భారతదేశంలోని 7 ప్రధాన మార్కెట్‌లలో 34% శాతం కాగా, ఐటీ, బీపీఎం పారిశ్రామిక విస్తరణ ద్వారా కమర్షియల్ స్పేస్ లావాదేవీలు అసాధారణరీతిలో వృద్ధి చెందాయి. అదే సమయంలో నగరంలో వాణిజ్య రియల్టీ ప్రాజెక్ట్‌లకు డిమాండ్ రావడంతో మరింత వేగంగా కమర్షియల్ స్పేస్ లావాదేవీలు జరిగేందుకు ఆస్కారం ఏర్పడింది.



**మెండుగా ఉపాధి అవకాశాలు...**

ఇటీవలి కాలంలో దృఢమైన ఉపాధి అవకాశాలతో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అభివృద్ధి చెందుతున్న ఐటీ, ఫార్మా, మాన్యుఫాక్చరింగ్ రంగాల్లో అద్భుతమైన మౌలిక సదుపాయాలతో హైదరాబాద్ దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు రియల్ ఎస్టేట్ హాట్‌స్పాట్‌గా మారింది. హైదరాబాద్‌లో సాంకేతిక రంగం, పారిశ్రామికీకరణ విస్తరణ కారణంగా వెస్ట్ సిటీలో విస్తరించిన ఐటీ కారిడార్ ఆఫీస్, కమర్షియల్ స్పేస్‌కు ప్రధాన కేంద్రంగా నిలిచింది. దీంతో ఈ ప్రాంతానికి సమీపంలో నివాస కేంద్రాలు విస్తరిస్తున్నాయి. ప్రస్తుతం ఐటీ కారిడార్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ ప్రాంతాల సమీపంలో వచ్చే రెసిడెన్సియల్ ప్రాజెక్టులు దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి ఆకర్షిస్తున్నది. టెక్నాలజీ రంగంలో హైదరాబాద్ ముందు వరుసలో ఉండగా, తాజాగా వెల్లడైన నివేదికల ప్రకారం 202223లో ఐటీ, ఐటీ ఆధారిత సేవల ఎగుమతులు 31% మేర వృద్ధి చెందాయి. ఇటీవలి కాలంలో తయారీ, ఐటీ, ఐటీ ఆధారిత, కంపెనీలకు కేంద్రంగా మహానగరం విస్తరించడంతో స్థిరాస్తి రంగంలో మెప్పును పొందుతుండగా, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షిస్తోంది. దీంతో వచ్చే ఏడాది కాలంలో ఐటీ, ఐటీయేతర పెట్టుబడులు పెరిగేందుకు ఆస్కారం ఉంటుంది. ఒకసారి ఉపాధి విస్తరణ మొదలైతే దానికి అనుగుణంగా కమర్షియల్, రెసిడెన్షియల్ ప్రాజెక్టులకు డిమాండ్ వస్తుంది.

**మౌలిక సదుపాయాలతో మరిన్ని పెట్టుబడులు**

ఔటర్ రింగ్ రోడ్, విశాలమైన మెట్రోపాలిటన్ ప్రాంతంలో వేగవంతమైన అభివృద్ధి, ప్రధాన ఆర్థిక మండలాలను అనుసంధానం వలన పెట్టుబడులకు హైదరాబాద్ గమ్యస్థానం నిలుస్తోంది. మోస్ట్ హ్యాపెనింగ్ నగరాల్లో ఒకటిగా ప్రధాన వాణిజ్య కేంద్రంగా ఎదిగేందుకు అవసరమైన అన్ని అర్హతలను కలిగి ఉండటంతో... రియల్ ఎస్టేట్ రంగంలో మరింత బలోపేతమైంది. డ్రైనేజీ వ్యవస్థలు, మెరుగైన రింగు రోడ్లు, నగరం నలువైపులా వెళ్లేందుకు అనువైన మెట్రో సదుపాయాలపై సమగ్ర పట్టణ జీవనానికి అనుకూలంగా మారింది. ఇప్పటికే స్మార్ట్ సిటీ వైపు వడివడిగా అడుగులు వేస్తున్న హైదరాబాద్ నగరంలో ఏఐ, ఐఓటీ వంటి అడ్వాన్సడ్ టెక్నాలజీ రియల్ ఎస్టేట్ రంగంలోకి ప్రవేశిస్తుంది. ఇటీవల ఈ తరహా టెక్నాలజీ వినియోగం కొత్తగా వచ్చే ప్రాజెక్టుల్లో క్రమంగా పెరుగుతున్నది. టెక్నాలజీ ఆధారిత సేవలతో నగరవాసులు జీవన ప్రమాణాలను పెంచడంతోపాటు, పర్యావరణహితమైన విధానాలు, పునరుత్పాదక శక్తి వనరుల వినియోగాన్ని క్రమంగా పెంచుతున్నారు. డెవలపర్లు కూడా కొనుగోలుదారులకు మరింత విలాసవంతమైన సౌలతులను కల్పించడమే లక్ష్యంగా వినూత్న నిర్మాణ విధానాలను పాటిస్తున్నారు. ఇటీవల కాలంలో ఖరీదైన రెసిడెన్షియల్ ప్రాజెక్టుల క్రయవిక్రయాలకు విపరీతమైన డిమాండ్ ఏర్పడటంతో...లగ్జరీయస్ ప్రాజెక్టుల నిర్మాణం జోరందుకున్నది. ఇలా హైదరాబాద్ కేంద్రంగా కమర్షియల్, రెసిడెన్షియల్ ప్రాజెక్టులకు కొంగొత్త రీతిలో అందుబాటులోకి వస్తుండటంతో... దేశంలోని అన్ని మెట్రో నగరాల కంటే తక్కువ ధరలో భూముల ధరలు, అతి తక్కువ నిర్మాణ వ్యయం వంటి అంశాలు హైదరాబాద్ రియాలిటీకి కలిసి వచ్చే అంశాలుగా మారుతున్నాయి. దీంతో రియాలిటీ రంగంలో హైదరాబాద్ మరో ఆశాకిరణంగా ఎదగనుంది.

# హైదరాబాద్ వేదికగా రియల్ పండుగ

## మూడు నెలల వ్యవధిలో రెండు భారీ ప్రాపర్టీ షోలు

## రియల్ ఎస్టేట్ అమ్మకాలకు కీలకంగా మారనున్న ప్రదర్శనలు

## మార్చిలో క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో

## జూలై నెలాఖరులో సీఐఐ-ఐజీబీసీ ఆధ్వర్యంలో మరో రియాల్టీ ప్రదర్శన



**విశ్వసనీయత పెంచే క్రెడాయ్ ప్రాపర్టీ షో....**

**నిజానికి సొంతింటి కలలను సాకారం చేసుకోవాలని చూసేవారికి క్రెడాయ్ ప్రాపర్టీ షోకు అత్యంత విశ్వసనీయతను కలిగి ఉంది. ఎక్కడైతే పెట్టిన పెట్టుబడికి భరోసానిచ్చేలా క్రెడిబుల్ రియల్ ఎస్టేట్ సంస్థలను భాగస్వామ్యం చేస్తూ క్రెడాయ్ ప్రాపర్టీ నిర్వహిస్తోంది. కొత్తగా స్థిరాస్తిని కొనుగోలు చేసేవారికి కూడా వడ్డించిన విస్తరిలా ప్రాపర్టీ షోను నిర్వహిస్తోంది. గచ్చిబౌలి, కొండాపూర్, నల్లగండ్ల, కోకాపేట్, పుప్పాలగూడ, నార్సింగి, తెల్లాపూర్, కొంపల్లి, శామీర్‌పేట్ వంటి ప్రాంతాల్లో మెరుగైన మౌలిక వసతులతో గణనీయమైన వృద్ధి నమోదు అవుతుంది. అవన్నీ తిరగాల్సిన అవసరం లేకుండా ఒకే చోట అన్ని నగరం నలువైపులా ఉన్న ప్రాజెక్టులను ఎంపిక చేసుకునేందుకు మోకా దొరకనుంది.**

**విశాలభారతి, హైదరాబాద్ :**

సొంతింటిని కళ్ల ముందుకు తీసుకు వచ్చే రియాల్టీ ప్రదర్శనలకు హైదరాబాద్ వేదిక కానుంది. రెండు నెలల వ్యవధిలోనే రెండు భారీ ప్రాపర్టీ షోలు జరగనున్నాయి. తరగని స్థిరాస్తిని వడ్డించిన విస్తరిలా అందించేందుకు క్రెడాయ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రాపర్టీ షో వచ్చే నెల 8 అందుబాటులోకి రానుండగా, జూలై 2830 సీఐఐఐజీబీసీ రెండో ఎడిషన్ గ్రీన్ ప్రాపర్టీ షో కనువిందు చేయనుంది. సరికొత్త ప్రాజెక్టులతో, కొనుగోలుదారుల అభిరుచి, అవసరాలకు అనుగుణంగా రెండు ప్రాపర్టీ షోలకు నిర్వహకులు భారీ ఏర్పాట్లే చేస్తుండగా... ఈ రియాల్టీ ప్రదర్శనలో నగరంలోని ప్రముఖ బిల్డర్లు, డెవలపర్లు, నిర్మాణ, బ్యాంకింగ్ సేవలను ఒకే గొడుగు కింద కొనుగోలుదారులు పొందే వీలు కలగనుంది.




మహానగరంలో జరిగే ప్రాపర్టీ షోలకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. తెలంగాణ ప్రాంతానికి చెందిన వారితోపాటు, ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడ స్థిరాస్తి కొనుగోలు చేయాలని అనుకునేవారు హాజరవుతారు. ఏటా నిర్వహించే ఈ ప్రాపర్టీ షోలో సుమారు ఐదు నుంచి 6 లక్షల మంది సందర్శిస్తారు. ఇందులో 150కి పైగా ప్రాజెక్టులతోపాటు, బ్యాంకింగ్, ఇంటీరియర్ సేవలను అందించే సంస్థలను కూడా ఒకే చోట కలుసుకునే వీలు కలుగుతుంది. అందుకే హైదరాబాద్ కేంద్రంగా జరిగే క్రెడాయ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో జరిగే ప్రాపర్టీ షో కొనుగోలుదారులకు సరైన వేదికగా నిలుస్తోంది. రియల్ ఎస్టేట్ పెట్టుబడులు, కొనుగోళ్లను పెంచడమే లక్ష్యంగా ప్రతి ఏటా క్రెడాయ్ ఆధ్వర్యంలో ప్రాపర్టీ షోకు ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తోంది. అదే విధంగా అత్యుత్తమ గృహాలు, భవిష్యత్తుకు భరోసానిచ్చే రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను కొనుగోలుదారుల ఎంచుకునేలా ఏర్పాట్లు చేస్తోంది. కొనుగోలుదారుల అవసరాలు, నచ్చిన బడ్జెట్ ఆధారంగా కలల సౌధాలను దక్కించుకునేందుకు వీలుగా ఎక్కడికి తిరగాల్సిన అవసరం లేకుండానే ఓపెన్ ప్లాట్ల నుంచి మొదలుకుంటే కమర్షియల్, రెసిడెన్షియల్ ప్రాజెక్టుల వరకు డెవలపర్‌లు, బిల్డర్‌లను నేరుగా కలుసుకునే వేదిక కావడంతో రియాలిటీ రంగానికి అతిపెద్దగా పండుగలేనని చెప్పాలి.

**రెట్టించిన ఉత్సాహంతో సెకండ్ ఎడిషన్ గ్రీన్ ప్రాపర్టీ షో...**

పర్యావరణ హితమైన విధానాలు, గ్రీన్ ప్రాజెక్టులు, టెక్నాలజీని ప్రోత్సహించడమే లక్ష్యంగా మొట్టమొదటిసారి హైదరాబాద్ వేదిక సీఐఐఐజీబీసీ ఆధ్వర్యంలో గ్రీన్ ప్రాపర్టీ 2023 జూలై నెల్లో జరిగింది. ఈ ప్రాపర్టీ షో ద్వారా పర్యావరణ హితమైన నిర్మాణ విధానాలపై అవగాహన కల్పించడంతోపాటు, భావితరాలకు పర్యావరణ పరిరక్షణను వివరిస్తూ పకడ్బందీగా ప్రాపర్టీ షోను నిర్వహించింది. ఈ క్రమంలో ఈ సంవత్సరం కూడా అదే తరహాలో రెట్టించిన ఉత్సాహంతో సెకండ్ ఎడిషన్ గ్రీన్ ప్రాపర్టీ షోను ఐజీబీసీ అందుబాటులోకి తీసుకు రానుంది. జూలే 2830న జరిగే ఈ ప్రాపర్టీ షో ఏకో ఫ్రెండ్లీ, గ్రీన్ బిల్డింగ్ ప్రాజెక్టులను ప్రోత్సహించడంలో కీలకంగా మారుతుందని పర్యావరణ, రియల్ ఎస్టేట్ సంస్థలు భావిస్తున్నాయి. దీంతోపాటు హైదరాబాద్ కేంద్రంగా రియాలిటీ మార్కెట్‌లో క్రయవిక్రయాలు పెంచేందుకు దోహదపడుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.



## రేవంత్.. కేసీఆర్ కు పంపకాల్లో తేడాలు

- **అందుకే మేడిగడ్డ టూర్**
- **పెండింగ్ అమౌంట్ కోసమే నాటకం**
- **బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి**

**విశాలభారతి, హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్, మాజీ సీఎం కేసీఆర్ కు మధ్య డబ్బు పంపకాల్లో తేడాలు వచ్చాయని, అందుకే మేడిగడ్డ టూర్ అంటూ నాటకమాడుతున్నారని బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి అసెంబ్లీ ఆవరణలో శనివారం విమర్శలు చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టును పరిశీలించడానికి మంత్రుల బృందంతో కలిసి వెళ్తున్నామని, ప్రతిపక్షాలు కూడా తమతో రావాలని రేవంత్ రెడ్డి అసెంబ్లీలో సూచించారని, అయితే కాంగ్రెస్ తో మేడిగడ్డ వెళ్లేది లేదని ఆయన తేల్చిచెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలకు దూరంగా ఉంటామని స్పష్టం చేశారు. మాజీ సీఎం, ప్రస్తుత సీఎం మధ్య.. పంపకాల విషయంలో తేడాలు వచ్చాయని ఆయన ఆరోపించారు. కేసీఆర్ నుంచి రావాల్సిన బ్యాలెన్స్ అమౌంట్ కోసమే సీఎం రేవంత్ మేడిగడ్డ నాటకమాడుతున్నారని విమర్శలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ రాజకీయం మెదలుపెట్టాయని ఫైరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర తెలంగాణకు అన్యాయం చేస్తోందని, కొడంగల్, నారాయణపేట ప్రాజెక్టుకు రూ.3వేల కోట్లు ఎలా కేటాయిస్తారని ఆయన ప్రశ్నించారు. మంత్రులు తమ సొంత జిల్లాలకే మంత్రులా? లేకా రాష్ట్రానికి మంత్రులా? అని పైడి రాకేశ్ రెడ్డి నిలదీశారు. అన్ని నిధులను ఖమ్మం, నల్లగొండ జిల్లాలకే కేటాయిస్తున్నారని ధ్వజమెత్తారు. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు నిధులివ్వకుంటే ఉత్తర తెలంగాణ నక్సల్స్ ప్రభావిత ప్రాంతంగా మారే ప్రమాదం ఉందని పైడి రాకేష్ రెడ్డి హెచ్చరించారు.





## మహాలక్ష్మి' స్కీం కోసం ఆర్టీసీకి.. రెండు నెలల్లో రూ.500 కోట్లు

- **కొత్తగా 100 బస్సులు ప్రారంభం**
- **రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికుల పాత్ర మరువలేనిది**
- **ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికుల పాత్ర మరువలేనిదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ ఎన్టీఆర్ మార్గ్ అంబేద్కర్ విగ్రహం వద్ద టీఎస్‌ఆర్టీసీ కొత్త బస్సులను మంత్రులతో కలిసి సీఎం 100 కొత్త బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. " సకల జనుల సమ్మెలో రాష్ట్ర వ్యాప్తంగా రవాణాను స్తంభింపజేసి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారు. తెలంగాణ వస్తే దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయని కార్మికులు భావించారు. కానీ 90రోజులు సమ్మె చేసినా ఆనాటి ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించలేదు. 36 మంది కార్మికులు మరణించినా వారి కుటుంబాల గురించి ఆనాటి ప్రభుత్వం ఆలోచించలేదు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్టమొదటి బడ్జెట్ ప్రవేశ పెట్టాం. రూ.2,75,891 కోట్ల వాస్తవిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టాం. వాస్తవాల ప్రాతిపదికన బడ్జెట్ ను రూపొందించాం. గత ప్రభుత్వంలా కాగితాల్లో చూపించి అబద్దాలు చెప్పదలచుకోలేదు. రాష్ట్ర ప్రజలు వాస్తవిక బడ్జెట్ ను అర్థం చేసుకోవాలి. ప్రభుత్వానికి ఆదాయం తగ్గినా ఆర్టీసీకి రూ.281 కోట్ల నిధులను విడుదల చేస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పథకం ఆర్టీసీ బలోపేతానికి ఉపయోగపడింది. మీ ఆశీర్వాదం వల్లే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు మీ ఆశీర్వాదం ఉండాలి. దేశంలోనే తెలంగాణ మోడల్ పాలనపై చర్చ జరిగేలా పరిపాలన అందిస్తాం" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 100 కొత్త బస్సులు ప్రారంభించటం సంతోషకరం అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ సమస్యలు నెరవేరుస్తుందని అన్నారు. మహాలక్ష్మి పథకం అమలు చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వమేనని.. ఆర్టీసీ పైన ఎలాంటి భారం తాము మోపలేదని పేర్కొన్నారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మహాలక్ష్మి స్కీమ్ తో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులు తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపించారు.. గతంలో రిటైర్డ్ వ్యక్తిని పెట్టి సంస్థను నడిపించారని అన్నారు. దీంతో ఆర్టీసీ నిర్వీర్యం అయ్యిందని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం కోసం పాటు పడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఆర్టీసీ కుటుంబాల సమస్య ప్రభుత్వం పరిష్కరిస్తుంది.. రాబోయే కాలంలో ఆర్టీసి బలోపేతానికి కృషి చేస్తామని మంత్రి తెలిపారు. తెలంగాణలో బస్సుల డిమాండ్ బాగా పెరిగిందని.. సిబ్బంది నియామకాలు కూడా చేపడుతామని చెప్పారు. కాగా.. మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు, సీతక్క, ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీలను అటకెక్కించారు


- **నిరుద్యోగులను, రైతులను నిండా ముంచారు**
- **ఛలో నల్గొండను చూసి ప్రభుత్వం భయపడుతుంది**
- **మాజీ మంత్రి జగదీష్ రెడ్డి**



**విశాలభారతి, హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ తిరోగమన బడ్జెట్.. 6 గ్యారంటీలను అటకెక్కించిన బడ్జెట్ అని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి విమర్శించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. కాంగ్రెస్ అన్ని వర్గాలను మోసం చేసిందని ఈ బడ్జెట్ తో తేలిపోయిందని అన్నారు. నిరుద్యోగులను, రైతులను నిండా ముంచారని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో కొట్లాడటానికి తాము సిద్ధమని చెప్పారు. నల్గొండలో నిర్వహించే సభను చూసి ప్రభుత్వం భయపడుతుందని తెలిపారు. కృష్ణా జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దొరికిపోయిన దొంగ అని విమర్శించారు. కేంద్రంపై పోరాటం చేయకుండా బీఆర్ఎస్ సభను డైవర్ట్ చేయాలని చూస్తున్నారని జగదీష్ రెడ్డి అన్నారు. ఓటుకు నోటు కేసు విషయంలో రేవంత్ రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకుని తప్పించుకోవాలని చూస్తున్నాడని, అందుకే విచారణ పక్క రాష్ట్రాలకు మార్చాలని తాము సుప్రీంకోర్టు పిటిషన్ వేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## e KYC కోసం గ్రామాల్లో క్యాంపులు

- **పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజనపై కీలక నిర్ణయం**
- **ఫిబ్రవరి 12 నుంచి 21 వరకు క్యాంపులు**




**విశాలభారతి,నేషనల్ బ్యూరో:** దేశ వ్యాప్తంగా రైతులకు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం ద్వారా ప్రస్తుతం ఏడాదికి రూ. 6 వేల రూపాయిలు అందిస్తుంది. అయితే ఈ పథకం వర్తించాలంటే తప్పకుండా e KYC ప్రక్రియ పూర్తి చేయాలి . దేశ వ్యాప్తంగా e KYC పూర్తి చేయని రైతుల కోసం ఫిబ్రవరి 12 నుంచి 21 వరకు ప్రతి గ్రామంలో క్యాంపులు నిర్వహిస్తున్నారు. అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన గురించి రైతులకు అవగాహన కల్పించారు. అయినా చాలా మంది రైతులు ఈ పథకం లబ్ధి పొందలేకపోతున్నారు. ఈ పథకం ప్రారంభమైన దగ్గరి నుంచి పలు మార్లు నియమ నిబంధనలను పాటించడంలో మార్పులు చేశారు. PM కిసాన్ సమ్మాన్ నిధి ప్రయోజనాలను పొందేందుకు, eKYC తప్పనిసరి కేంద్రప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. చాలామంది రైతులు e KYC గురించి అవగాహన లేకపోవడంతో సమయానికి పూర్తి చేయలేకపోతున్నారు. ఇలాంటి రైతుల సమస్యను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇప్పుడు ప్రతి గ్రామంలో e KYC క్యాంపులు నిర్వహిస్తున్నారు. ఈకెవైసి ప్రక్రియ రైతులు ఈకేవైసీ చేయాలని ప్రభుత్వం చాలా కాలంగా పట్టుబట్టుతోంది. అయినప్పటికీ చాలామంది రైతులు దీనిని పట్టించుకోవడం లేదు. నిబంధనల ప్రకారం ప్రతి లబ్ధిదారుడు eKYC ప్రక్రియను పూర్తి చేయాలి. అలా చేయకుంటే అర్హులైన రైతుకు ఆర్థిక సాయం అందకుండా పోయే అవకాశం ఉంది. eKYC ప్రక్రియను పూర్తి చేయడానికి మీరు సమీప CSC కేంద్రానికి వెళ్లి ప్రక్రియను పూర్తి చేయవచ్చు. ల్యాండ్ వెరిఫికేషన్ పని ఇంకా పూర్తి కాకపోతే ఇన్‌స్టాల్‌మెంట్స్ ఆగిపోతాయి. ఈ స్కీం కింద ప్రతి రైతు భూమిని సరిచూసుకోవడం తప్పనిసరి. మీరు ఇచ్చిన బ్యాంక్ ఖాతా సమాచారం తప్పుగా ఉన్నప్పటికీ మీరు ఇన్‌స్టాల్‌మెంట్‌ను కోల్పోతారు. కాబట్టి రైతులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ ఉండాలి. దీనివల్ల ఎటువంటి ఇబ్బందులు లేకుండా పీఎం కిసాన్ ఇన్‌స్టాల్ మెంట్ రెగ్యులర్‌గా అకౌంట్ లో జమ అవుతాయి.

## బడ్జెట్ అంచనాలకు, ఖర్చుకు సంబంధం లేదు

- **ఆరు గ్యారెంటీలకు రూ.5 లక్షల కోట్లు ఖర్చు**
- **కానీ కాంగ్రెస్ రూ.2,75,891 కోట్లు ప్రతిపాదించింది**
- **అందులో రూ.40 వేల కోట్ల పైచిలుకు ఖర్చుపెట్టే ఆస్కారం లేదు**
- **కాంగ్రెస్ బడ్జెట్ చూస్తే నవ్వుకునేలా ఉంది**
- **ఈటల రాజేందర్ విమర్శలు**



**విశాలభారతి, హైదరాబాద్:** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు రూ.5 లక్షల కోట్లు ఖర్చు పెడితేనే హామీలు సాధ్యమయ్యేలా ఉందని మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2,75,891 కోట్ల బడ్జెట్ ప్రతిపాదించిదని, అయితే అందులో రూ.40 వేల కోట్లకు పైచిలుకు ఖర్చు పెట్టే ఆస్కారమే లేదని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు.. బడ్జెట్ అంచనాలకు, ఖర్చుకు సంబంధం లేకుండా పోతుందంటూ ఏకరువు పెట్టారని, అలాంటిది ఇప్పుడు బీఆర్ఎస్ ఒరవడిలాగే కాంగ్రెస్ బడ్జెట్ ఉందన్నారు. బీఆర్ఎస్ 202223 బడ్జెట్ లో రూ. 2,56,958.51 కోట్లు ప్రతిపాదిస్తే.. రివైజ్డ్ బడ్జెట్ రూ.2.30 లక్షల కోట్లు అంచనా వేశారన్నారు. ఖర్చు చేసింది కేవలం రూ.2,04,500కోట్లు మాత్రమేనని ఆయన చెప్పారు. బడ్జెట్ లో వ్యవసాయశాఖకు రూ.19,746 కోట్లు మాత్రమే కేటాయించారని, రైతుభరోసా, రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేల చొప్పున చేసేందుకు దాదాపు రూ.34 వేల కోట్లు అవసరముంటుందని ఆయన చెప్పారు. దీని ప్రకారం ఇవన్నీ ఈ ఏడాది అమలు చేస్తారా? లేదా? సమాధానం చెప్పాలని ఈటల ప్రశ్నించారు. సిక్స్ గ్యారెంటీస్ అమలు ఎప్పుడు చేస్తారనేది ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి నిరుద్యోగికి రూ.4 వేలు ఇస్తామనే విషయాన్ని బడ్జెట్ లో ఎందుకు ప్రస్తావించలేదని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ బడ్జెట్ చూస్తే ప్రజలు నవ్వుకునేలా ఉంది తప్పితే.. వారి ఆశలు నెవరేర్చేలా లేదని ఈటల చురకలంటించారు. ఆటో డ్రైవర్ల నోట్లో కాంగ్రెస్ ప్రభుత్వం మట్టికొట్టిందని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. మరి వారికి రూ.12 వేలు అందిస్తామని చెప్పి బడ్జెట్ లో ఎందుకు కేటాయించలేదని ఆయన ప్రశ్నించారు. ఇదిలా ఉండగా పీవీ నర్సింహారావు చేసిన సేవలకు కాంగ్రెస్ సరైన గుర్తింపునివ్వలేదని ఆయన మండిపడ్డారు. కానీ ఆయనకు మోదీ ప్రభుత్వం భారతరత్నతో పురస్కరించడం భారతజాతికే గర్వకారణమని కొనియాడారు.



## బీఆర్ఎస్ నేతలకు సిగ్గులేదు.. ఇక వాళ్లు మారరు

- **వినోద్‌ది కరీంనగర్ కాదు, తనది పక్కా లోకల్**
- **మేడిపల్లి నుంచి ప్రజాహిత యాత్ర ప్రారంభం**
- **ఎంపీగా గెలిచిన తర్వాత ఏం చేశానో వివరించేందుకే యాత్ర**
- **మేడిగడ్డ ప్రాజెక్టు కూలిపోడానికి కారణం ఎవరు? వినోద్ కుటుంబం కాదా?**
- **కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్**



**విశాలభారతి,కరీంనగర్:** బీఆర్ఎస్ నేతలకు సిగ్గులేదని.. ఇక వాళ్లు మారరని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ నేత వినోద్ కుమార్ స్వయం ప్రకటిత మేధావి అని విమర్శించారు. ప్రజాహిత యాత్రకు బీజేపీ నేత బండి సంజయ్ బయలుదేరారు. మహాశక్తి ఆలయంలో పూజల అనంతరం ఇంటి వద్ద తల్లి ఆశీర్వాదం తీసుకున్నారు. కొండగట్టు అంజన్నకు పూజలు చేసి మేడిపల్లి నుంచి ప్రజాహిత యాత్రను సంజయ్ ప్రారంభించనున్నారు. కరీంనగర్ ఎంపీగా గెలిచిన తర్వాత ప్రజలకు ఏం చేశానో వివరించేందుకే ఈ యాత్ర చేపడుతున్నట్లు వెల్లడించారు. తాను ఏం చేయలేదని అంటున్న వాళ్లకు సమాధానం చెప్పేందుకే యాత్ర చేస్తున్నానని వివరించారు. గ్రామాలకు కేంద్రం ఇచ్చిన నిధులే తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చింది సున్నా అని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ సవాళ్లకు ఇప్పటికే సమాధానం చాలాసార్లు చెప్పా.. వాళ్లేం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. మేడిగడ్డ ప్రాజెక్టు కూలిపోడానికి కారణం ఎవరని ప్రశ్నించారు. కాళేశ్వరంలో వినోద్ కుటుంబ సభ్యులు కాంట్రాక్టర్లు కాదా అని అన్నారు. వినోద్ ఎంపీగా ఉండి కరీంనగర్‌కు ఏం చేశాడో చెప్పాలని నిలదీశారు. వినోద్‌ది కరీంనగర్ కాదని... తనది పక్కా లోకల్ అని బండి సంజయ్ అన్నారు.

## టీఎస్ ఐసెట్2024 షెడ్యూల్ విడుదల

- **మార్చి 5న నోటిఫికేషన్**
- **7 నుంచి దరఖాస్తుల స్వీకరణ**
- **జూన్ 4, 5 తేదీల్లో పరీక్ష**

**విశాలభారతి, హైదరాబాద్:** ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే టీఎస్ ఐసెట్ ప్రవేశ పరీక్షకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. మార్చి 5వ తేదీన టీఎస్ ఐసెట్ 2024 నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు ఐసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్ వెల్లడించారు. మార్చి 7వ తేదీ నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా స్వీకరించనున్నారు. ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా ఏప్రిల్ 30వ తేదీ వరకు దరఖాస్తులను సమర్పించొచ్చు. ఆలస్య రుసుం రూ. 250తో మే 17 వరకు, రూ. 500తో మే 27వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. జూన్ 4, 5 తేదీల్లో కంప్యూటర్ బేస్డ్ విధానంలో రాతపరీక్ష నిర్వహించనున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్ఫెక్ట్ లీడర్

- **కేసీఆర్ కు, రేవంత్ రెడ్డికి అసలు పోలికే లేదు**
- **కేసీఆర్ డిక్టేటర్.. రేవంత్ మాత్రం ప్రజల మనిషి**
- **పదేళ్లలో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాడు**
- **ప్రజాశాంతి పార్టీ నేత కేఏ పాల్**



**విశాలభారతి, హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డి పర్ఫెక్ట్ లీడర్ అని, ఆయన పరిపాలన బాగుందని ప్రజాశాంతి పార్టీ నేత కేఏ పాల్ అన్నారు. ఈ మేరకు అసెంబ్లీ ఆవరణలో కేఏ పాల్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసేందుకు అసెంబ్లీకి వచ్చినట్లుగా తెలిపారు. కేసీఆర్ కు, రేవంత్ రెడ్డికి అసలు పోలికే లేదన్నారు. కేసీఆర్ డిక్టేటర్ లా వ్యవహరిస్తే.. రేవంత్ మాత్రం ప్రజల కోసమే పని చేస్తున్నారని ప్రశంసలు కురిపించారు. గడిచిన పదేళ్లు కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తే.. రేవంత్ తెలంగాణ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతారని నమ్మకం ఉన్నదని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు అయిపోగానే సీఎం రేవంత్ రెడ్డి తాను విదేశీ పర్యటనలకు వెళ్ళాలనుకుంటున్నట్లు చెప్పారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో వైజాగ్ నుంచి ఎంపీగా పోటీ చేయనున్నట్లు కేఏ.పాల్ తెలిపారు.



## హామీల ఎగవేత బడ్జెట్

- **రైతులు, నిరుద్యోగులకు మొండి చెయ్యి**
- **బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బడ్జెట్ లో రైతులు, నిరుద్యోగులకు మొండి చేయి చూపించిందని బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శలు చేశారు. అసెంబ్లీ ఆవరణలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇది ముమ్మాటికీ హామీల ఎగవేత బడ్జెట్ అంటూ విమర్శలు చేశారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం రాజకీయ ప్రసంగంలా ఉందే తప్పితే.. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా కనిపించడంలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తొలి బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను నిరాశపరిచిందని ధ్వజమెత్తారు. వ్యవసాయ రంగానికి రూ.19,746 కోట్లతో రూ.15 వేల రైతు భరోసా, 2 లక్షల రుణమాఫీ, 24 గంటల ఉచిత కరెంట్, పంటల బీమా, పంటలకు 500 బోనస్ ఎలా సాధ్యమని, ఇది అన్నదాతలను మోసం చేయడమేనని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ హామీలు, గ్యారంటీలు బారెడు ఉంటే బడ్జెట్ మూరెడు మాత్రమే ఉందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంపై ఇటీవల విడుదల చేసిన శ్వేతపత్రాలనే మరోసారి చెప్పించారని ఏలేటి మండిపడ్డారు.

## టీఎస్ ఎడ్‌సెట్2024 షెడ్యూల్ విడుదల

- **మార్చి 4న నోటిఫికేషన్**
- **మార్చి 6 నుంచి దరఖాస్తుల స్వీకరణ**
- **మే 23న రాతపరీక్ష**

TS Ed.CET

**విశాలభారతి, హైదరాబాద్:** రాష్ట్రంలోని బీఎడ్ కాలేజీల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే టీఎస్ ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్షకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. మార్చి 4వ తేదీన టీఎస్ ఎడ్‌సెట్ 2024 నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు ఎడ్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ టీ మృణాళిని వెల్లడించారు. మార్చి 6వ తేదీ నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా స్వీకరించనున్నారు. ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా మే 6వ తేదీ వరకు దరఖాస్తులను సమర్పించొచ్చు. ఆలస్య రుసుంతో మే 13వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మే 23న కంప్యూటర్ బేస్డ్ విధానంలో రాతపరీక్ష నిర్వహించనున్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండు విడతల్లో రాతపరీక్ష నిర్వహించనున్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్




# ఆదివాసీల సంప్రదాయాలను కాపాడుకోవాలి..

**మంచిర్యాల , విశాల భారతి:** ఆదివాసీల సంప్రదాయాలకు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. సత్య పాల్ రావు చిట్టి బాబుసమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందారని, ఆదివాసీలు సంప్రదాయాలను కాపాడు కుంటూనే, పిల్లలను ఉన్నతంగా చదివించి ఆర్థిక అభి వృద్ధి సాధించే విధంగా జాతి పెద్దలు అందరూ కృషి చేయాలని ఓరియెంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యాపాల్ రావు చిట్టిబాబు అన్నారు. కాసిపేట మండలంలోని వెంకటపుర్ గ్రామంలోని కు ్రైఘడ్ లోని పాహుండి కుపర్ లింగు స్వామి జాతరకు ముఖ్య అతిధులుగా హాజరైయ్యారు. ఆలయంలో ప్ర త్యేక పూజలు నిర్వహించి, ఆలయ ప్రాంగణంలో నిర్వ హించిన దర్బారులో పాల్గొని ప్రసంగించారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులను మంజూరు చేసేలా కృషి చేయాలని కోరగా.. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని అన్నారు. వీటితో పాటు తమ నాన్న కోక్కిరాల రఘుపతి రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయ సహాయసహకారాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు వేముల కృష్ణ, ఆదివాసి నాయకులు మడావి వెంకటేష్, కనక రాజు, జనార్ధన్, తుడుందేబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగు, ఎంపీటీసీ పార్వతి మల్లేష్, మెరుగు శంకర్, సిడం గణపతి, ప్రభాకర్, మడవి వెంకటేష్, అన్నం కుమార్, రషీద్,ఖలీమ్, కదిర్, పె ద్దిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ గొప్ప యూనివర్సిటీ.

- వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.
- ఇంజనీరింగ్ ఆలూమిని ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం




**సికింద్రాబాద్, విశాలభారతి:** ఓయూ అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజ నర్సింహ అన్నారు. శనివారం ఓయూ ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాల్లో ఉస్మానియా యూనివ ర్సిటీ లోని కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ ఆలూమిని ( యు సి ఈ ), ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం దామోదర్ రాజనర్సింహ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ తో తనకున్న అనుబంధా న్ని గుర్తు చేసుకున్నారు. తన క్లాస్ మేట్ మిత్రులతో కలసి గత అనుభవాలను, జ్ఞాపకాలను గుర్తు చేసు కున్నారు. ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధి కి రు 25 కోట్లు నిధులు ఇవ్వడానికి కృషి చేస్తానని, ఓయూలో 30 పడకల ఆస్పత్రి నిర్మాణం కోసం తోడ్పాటు ఇస్తా మని చెప్పారు. పే బ్యాక్ సొసైటీ స్ఫూర్తితో కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటితో పని చేయలాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇక ఓయూ విద్యా, ఉపా ధి,పరిశోధన ,లాంటి విభిన్న రంగాల్లో ముందున్న ప్రపంచలోనే గొప్ప యూనివర్సిటీగా వర్ణించారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రో. రవీందర్, రిజిస్ట్రార్ ప్రో.పి.లక్ష్మి నారాయణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సి పాల్ ప్రో. శ్రీరామ్ వెంకటేష్, అలుమినీ అధ్యక్షుడు డా .విజయ్ కుమార్ దేవరకొండ, కార్యదర్శి యం.ఎస్. వెంకట్ రామయ్య, డా.ప్రతాప్ రెడ్డి, రాములు. థామస్, ప్రొపెసర్స్, పూర్వ విద్యార్థులు, వివిద పూర్వ విద్యార్థు లు పాల్గొన్నారు.



**మల్లాపూర్ డివిజన్ పరిధిలో 28.20 లక్షల రూపాయలతో 1 ఓల్డ్ మల్లాపూర్ లోని మున్సిపల్ గ్రౌండ్ కొరకు చైన్ లింక్ ఫెన్సింగ్ ఇతర పనులు. 13 20 లక్షల రూపాయలు, గ్రీన్ హిల్స్ కాలనీలో సీసీ రోడ్డు పనులు ( సోహం స్కూల్ ), 15 లక్షల రూపాయలతో వివిధ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ ఇంజినీరింగ్ ఈఈ , హరిలాల్, డి ఈ రూపా, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్లు విక్షపతి, రామారావు, స్థానిక వాసులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.**



# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**జడ్పీ చైర్మన్ విట్టల్ రావు**

**ఆర్మూర్, విశాల భారతి:** ప్రతి ఒక్కరు తమ పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు అన్నారు. శనివారం మక్లుర్ మండలంలోని ముత్యం పల్లి గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో పా ల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 7వ తారీఖు నుండి 15వ తారీకు వరకు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుంది. అందులో భాగంగానే మురికి కాలువలు పిచ్చి మొక్కలు ఉండకుండా శుభ్రంగా ఉంచుకోవా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ముత్తెన్న ,ఎంపీడీవో క్రాంతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా సేవల మహేందర్

**విశాలభారతి, హైదరాబాద్:** భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన సేవల మహేందర్ కి సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యం లో శనివారం రాజేంద్రనగర్లో ఘనంగా సన్మానం చేశారు. ఆయన 2005 నుంచి విద్యార్థి పరిషత్ లో ఆయన జీవితం కొనసాగుతునట్లు పేర్కొన్నారు. ఆ తర్వాత 2020లో భారతీయ జనతా యువమోర్చా లో పనిచేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు ఆయన కష్టానికి ఫలితం దక్కిందంటూ అసెంబ్లీ కన్వీనర్ యువమోర్చా అధ్య క్షుడు వినయ్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రేమ్ రాజు పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి రాష్ట్ర ఓ బి సి ఎగ్జిక్యూటివ్ మెంబర్ సత్యనా రాయణ ముదిరాజ్ యువ మోర్చా రాష్ట్ర మాజీ సెక్ర టరీ బొక్క బాల్ రెడ్డి రాష్ట్ర నాయకులు కిరణ్చా చారి , జిల్లా ఉపాధ్యక్షులు గోనే శ్రీకాంత్ రెడ్డి, కొంగల నవీన్ అలాగే అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ , మాలింగం గౌడ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి , జోగు రవి హరికిషన్ జి, బిజెపి డివిజన్ అధ్యక్షులు బాబూరావు , విజయకుమార్ నిఖిల్, సామ రాహుల్ రెడ్డి , మగాని శివ, సడల సందీప్ రెడ్డి, అధ్యక్షుడు పాండు, మణికంఠ ,అలాగే కిట్టన్న, రాఘవేందర్ రెడ్డి, చరణ్, అంజి దిలీప్, నిఖిల్, వినోద్, తదితరులు పాల్గొన్నారు



# కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు

**బాల్కొండ, విశాల భారతి:** కాలువ నిర్మాణానికి నిధులను బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ మంజూరు చేయించారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని ముసల మ్మ చెరువు నుండి పంటపొలాలను పారించే కాలువ ఎస్సీ కాలనీ మధ్య నుండి పారుతుంది. ఆ కాలువ చెడిపోవడంతో వర్షాకాలం కాలనీలోని చాలా మంది ఇళ్ళకు నీరు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సమస్య గురించి తెలియగానే ముత్యాల సునీల్ కుమార్ నేరుగా వెళ్ళి ఆ సమస్యను పరిశీలించారు. చెడిపోయిన కాలువను పునర్నిర్మిం చాల్సిన అవసరం ఉందని గ్రహించిన సునీల్ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలసి సమస్యను వివరించారు. వెంటనే స్పందించిన మంత్రి ఆ కాలువ నిర్మాణానికి కావలసిన నిధులను మంజూరు చేశారు.

# జాతరలో దుకాణాల ఏర్పాటుకు ఫిబ్రవరి15న వేలంపాట

**మందమర్రి టౌన్, విశాల భారతి:** సింగరేణి ఆధ్వర్యం లో ఏరియాలోని ఆర్కే 1ఏ గని పాల వాగు సమీపంలో ఫిబ్రవరి 21 నుండి 24 వరకు నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరలో కొబ్బరికాయలు, వాహనాల పార్కింగ్, బెల్లం తూకాలు, కళ్యాణకట్ట తదితర దుకాణాల ఏర్పాటుకు ఫిబ్రవరి 15 వేలంపాట నిర్వ హించడం జరుగుతుందని యాజమాన్యం శనివారం ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొన్నదలిచిన వ్యాపారస్తులు, ప్రజలు ఫిబ్రవరి 15 గురువారం ఉదయం 10గంటలకు పట్టణంలోని వెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో నిర్వహించే వేలంపాటలో పాల్గొని దుకాణాలు దక్కించుకోవాలని సూచించారు. అదేవిధంగా జాతరలో చిన్న చిన్న దుకాణాల ఏర్పాటు కు వెయ్యి రూపాయలు చెల్లించి, కూపన్ పొందాలని, కూపన్ పొందిన వారికే జాతరలో దుకాణాలు పెట్టుకో వడానికి అనుమతించ బడుతుందని తెలిపారు.



# ఉద్యోగులు తమ పని తీరు మెరుగు పరచుకోవాలి

**ఏరియా జీఎం మనోహర్**

**మందమర్రి టౌన్, విశాల భారతి:** ఉద్యోగులందరూ తమ పని తీరును మెరుగుపరచడం వలన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడం సులువుతుందని మల్టీ డిపా ర్ట్మెంటల్ కమిటీ కన్వీనర్, ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్, కన్వీనర్ ఏరియా ఎస్ఓటు జీఎం ఏ రాజేశ్వర్ రెడ్డిలు తెలిపారు. సింగరేణి సిఎండి బలరాం ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వ హిస్తున్న మల్టీ డిపార్ట్మెంట్ సమావేశాలలో భాగంగా శనివారం ఏరియాలోని కేకే ఓసిపి మూడు బదిలీల్లో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యా లను, సాధించిన విషయాలను, భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో యంత్రాల వినియోగం, సింగరేణి అమలు చేస్తున్న సంక్షేమం, ఫైనాన్స్ తదితర విషయాలను కార్మికులకు విపులంగా వివరించారు. ఈ కార్యక్ర మంలో ఏఐటీయూసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్య నారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు సత్కారి రమేష్, కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి ఎల్ రమేష్, ఈ అండ్ ఎం డిజిఎం కే సత్యనారాయణ, ఎఫ్ అండ్ ఏ డిజిఎం ఆర్విఎస్కే ప్రసాద్, ఐఈడి డిజిఎం పి రాజన్న, డివైపిఎం మైత్రేయ బంధు, ఓసిపి మేనేజర్ ఎం వీరయ్య, ఓసిపి అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు ధ్యానం చేయాలి

**ఆర్మూర్, విశాల భారతి:** ప్రతి ఒక్కరు ధ్యానం చేసి ఆత్మజ్ఞానం పొందాలని పి ఎస్ ఎస్ ఎం ని జామాబాద్ అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణ రెడ్డి అన్నారు. నవీపేట్ మండలం జన్నేపల్లి గ్రామంలో పకృతి పిరమిడ్ ధ్యాన మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నవీపేట్ మండలంలో ధ్యానం, శాఖాహారం, పిరమిడ్ల నిర్మాణం గురించి చర్చిం చారు. ప్రతి గ్రామంలో పిరమిడ్లు నిర్మించి ప్రతి ఒక్కరికి ఆరోగ్యం పంచలనే ఉద్దేశంతో ఇంటింటికి కరాపత్రాలను పంచాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ పిరమిడ్ మాస్టర్ సుఖాల లక్ష్మణ్ , గురడి దేవదాస్, దాసరి రాజు, జనపల్లి రాజు ,తదిత రులు పాల్గొన్నారు.



# వాహనదారులకు అవగాహన కల్పన

**సీఐ దేవయ్య**

**బెల్లంపల్లి, విశాల భారతి:** బెల్లంపల్లిలో ఏసిపి సదయ్య ఆదేశాలు మేరకు శనివారం బెల్లంపల్లి కాంటా చౌర స్తాలో వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ దేవయ్య ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేసి సరైన పేపర్లు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలకు పెనాల్టీ వేసారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ బెల్లంపల్లిలో వాహనదారులు సరైన పత్రాలను కలిగి ఉండాలని.. మద్యం తాగి బండి నడ పవద్దని అన్నారు. ఒకవేళ ప్రమాదం జరిగితే మీతో పాటు ఇతరులకు కూడా ప్రమాదం జరుగుతుంది కాబట్టి వాహనదారులు హెల్మెట్ పెట్టుకొని జాగ్రత్తగా నడుపుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి లోని సీఐ, ఎస్ఐ, ఏఎస్సైలు, సుమారు 70 మంది పాల్గొన్నారు

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం.

- గత ప్రభుత్వ అనవాతీనే కోనసాగింపు.
- ఫీజు రీయంబర్స్ మెంట్స్, మెస్ ఛార్జీలు పై స్పష్టత కరువు.
- యూనివర్శిటీలు అభివృద్ధికి నిధులు శూన్యం
- ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లె మురళి



**శేరిలింగంపల్లి,విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య జిల్లా కమిటీ తమ నిరసన వ్యక్తం చేసింది.
అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపె ట్టిన ఓటాన్ బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.8% మాత్రమే కేటాయించింది.అంటే విద్యారంగానికి 21,389 కోట్ల రూపాయలు కేటాయించింది. గత బడ్జెట్ తో పోల్చినప్పుడు కేవలం 2,296 కోట్లు విద్యారంగానికి పెరిగినట్లు ఉన్నా మొత్తం బడ్జెట్ పోల్చినప్పుడు పెరిగింది ఇది చాలా తక్కువ గత విద్యారంగ బడ్జెట్ తో పోల్చినప్పుడు కేవలం 1.31 % మాత్రమే పెంచారు.ఈ నిధులతో ప్రస్తుతం ప్రభు త్వ విద్యా మాత్రం అభివృద్ధి కాదని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు పల్లె మురళీ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తా మని చెప్పిన కేటాయించింది రూ.500 కోట్లు మా త్రమేనని,దానితో ఎలా వీటిని నిర్వహిస్తారని వారు ప్రశ్నించ్చారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో యూ నివర్శిటీలు దెబ్బతిన్నాయని,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్,భవనాలు, ఖాళీల భర్తీ, మౌళిక సదుపాయాలు కల్పిస్తామని ప్రతి యూనివర్శిటీకి అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పారు.ఆదిలాబాద్ జిల్లా కేంద్రాలలో నూతన యూనివర్శిటీలు కోసం కాంగ్రెస్ హామీ ఇచ్చిందని కానీ యూనివర్శిటీలు అభివృద్ధి కోసం రూ.500 కోట్లు మాత్రమే కేటా యించారని,రాష్ట్రంలో ఉన్న 11 రాష్ట్ర యూనివర్శి టీలకు కనీసం నిర్వహణకు కూడా నిధులురావని పేర్కొన్నారు. పాఠశాల విద్యారంగంలో ఖాళీలు భర్తీ ,మధ్యాహ్న భోజనం నిధులు, ఏకోపాధ్యాయ పాఠశాలలు, నూతన భవనాలు, లైబ్రరీ, మూత్రశా లలు ,మౌళిక సదుపాయాలు కోసం ఈ నిధులు సరిపోవని తెలిపారు. గురుకులాలు నిర్మాణం కోసం 1546కోట్లు కూడా సరిపోవని 800 పైగా గురుకు లాలకు స్వంత భవనాలు లేవని, ఉన్న గురుకులాలు కూడా సరైన మౌళిక సదుపాయాలు లేవని వాటిపై దృష్టి సారించాలని సూచించారు.ఈబడ్జెట్లో గత ఆరేళ్ళ నుండి పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ రూ.7200 కోట్లు పెండింగ్ లో ఉన్నాయని, వాటి విడుదల కోసం నిధులు కేటాయిం చలని కోరారు. గురుకులాలు, కెజిబివిలు, సంక్షేమ వసతిగృహలకు గత సంవత్సరం నుండి మెస్ ఛార్జీలు పెండింగ్ ఉన్నాయని వాటి నిధులు గురించి కూడా ప్రస్తావన లేదని, అందుకే ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం లాగా కాకుండా 15% నిధులు విద్యారం గానికి కేటాయిస్తామని చెప్పి 7.8% నిధులు మాత్రమే కేటాయించారని అన్నారు. నిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాని అభివృద్ధి చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య డిమాండ్ చేస్తోందని లేకపోతే విద్యార్థులను కలుపుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని తెలిపింది.



# డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

**కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

**కూకట్ పల్లి, విశాలభారతి :** మూసాపేట్ సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీ ఎస్పీ నగర్ లో భూగర్భ డ్రైనేజీ సమస్య పై ప్రజలు చేసిన పిర్యాదు మేరకు కా ర్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హుటాహుటిన జలమండలి మేనేజర్ విలియమ్స్ తో కలిసి శుక్రవారం సమస్య తీవ్రతను పరిశీలించి, కాలనీలో స్థానిక ప్రజాప్రతి నిధులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కారిస్తామని స్థా నికులకు హామీ ఇచ్చారు. భరత్ నగర్ పరిధిలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను స్థానిక ప్రజా ప్రతి నిధులు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. దీంతో కాలనీలోని సమస్యలను పరిశీలించేం దుకే తాను అధికారులతో కల్సి పర్యటించినట్లు ఆయన వెల్లడించారు. కాలనీలోని డ్రైనేజీ వ్యవ స్థ నిర్మాణానికి కావాల్సిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ అధ్య క్షుడు కంచి బిక్షపతి, సాంబశివా రెడ్డి, పవన్ రెడ్డి, సోమయ్య, ఉమావతి గౌడ్, వినయ్, సురేందర్ నాయుడు పాల్గొన్నారు.



# దళితులు ఐక్యం కావాలి

**వలిగొండ విజయరాజు**

**జహీరాబాద్, విశాలభారతి:** మత విశ్వాసాలకు అతీతంగా దళితులు ఐక్యం కావాలని దళిత సా లిడారిటీ మూవ్ మెంట్ అధ్యక్షుడు వలిగొండ విజయరాజు అన్నారు.శనివారం జహీరాబాద్ పట్టణంలో ని స్థానిక కార్యాలయంలోడి. ఎస్ .యం (ఇండియా) జిల్లా కమిటీ ఏర్పాటు చేసిన సమా వేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయ రాజు విచ్చేసి ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ రాజ్యాం గానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నదని అందుకు బిజెపి నాయకుడు సుబ్రమణ్య స్వామి రాజ్యాంగం నుండి సెక్యులర్,సామ్యవాద పదాలను తొలగించాలి అని సుప్రీం కోర్టు ను ఆశ్రయించడమే నిదర్శనం అని అన్నారు. సెక్యులరిజం రద్దుతో ఈ దేశంలో ఒకే మతం ఉండేలా కుట్ర చేస్తుందని సామ్యవాదాన్ని వ్యతిరేకిస్తున్న బిజెపి పెట్టుబడి దారులకు వత్తాసు పలుకుతున్నదని ఆరోపించారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ వర్తించకుండ కాంగ్రెస్ పార్టీ,బిజె పి పార్టీలు అన్యాయం చేశాయని,ఇప్పటికైనా దళిత క్రైస్తవులు అంబేడ్కర్ బాటలో ప్రయాణించి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపు నిచ్చారు. డి ఎస్ యం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయికోటి నర్సింలు ఆధ్వర్యంలో డి ఎస్ యం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com




## శిక్షణ సమర్థవంతంగా ఇవ్వాలి

- నియోజక వర్గాల్లో పటిష్ఠ శిక్షణ అందించాలి
- జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సిబ్బందికి సమర్థవంతంగా శిక్షణను అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిఎల్ ఎంటి, ఎఎల్ ఎంటిల శిక్షణ శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సమర్థవంతంగా శిక్షణ అందించాలని అలాగే మాక్ పోల్ శిక్షణ ను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. జిల్లాలోని నియోజక వర్గాల్లో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు పూర్తి స్థాయిలో శిక్షణను అందించాలని అన్నారు. ఎన్నికల్లో లోటుపాట్లు లేకుండా నిర్వహణ సిబ్బంది శిక్షణ పైనే ఆధారపడి ఉందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్ర అవార్డు పొందడం జరిగిందని, ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్స్ జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిదంగా అసెంబ్లీ ఎన్నికలు సూర్యాపేట జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించటానికి సహకరించిన ఎస్ ఎల్ ఎం టి, డిఎల్ ఎంటి, ఎఎల్ ఎంటి ఎన్నికల సిబ్బందికి జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఎల్ ఎం టి రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, డిఎల్ ఎంటి, ఎఎల్ ఎంటి, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

- పదిహేడున్నార లక్షల సొత్తు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే



**సూర్యాపేట, విశాలభారతి** : నేరాలకు పాల్పడితే శిక్షలు తప్పవని,ఎంతటి నేరానైనా సులభంగా ఛేదించే అత్యాధునిక సాంకేతికత ఉన్నదని,నేరాలను ఛేదించి నేరానికి పాల్పడ్డ వారికి శిక్షలు అమలైయ్యేలా పోలీసు శాఖ పని చేస్తుంది అని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఎస్పి నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబందించిన వివరాలు వెల్లడించారు. సూర్యాపేట పట్టణంలో గత రెండు సంవత్సరాల్లో అంతర్ రాష్ట్ర నిందితుడు సంపటి ఉమా ప్రసాద్ ఆరు దొంగతనాలకు పాల్పడ్డాడని, ఇతనికి సహకరించిన మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్న ఖమ్మం జిల్లాకు చెందిన తెలనాగి మురుగేష్, మహమ్మద్ అంజాద్ పాషా, మల్కాజ్ గిరి కి చెందిన రోషన్ కుమార్ సింగ్ లను త్వరలో పట్టుకుంటామని ఎస్ పి అన్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన సంపటి ఉమా ప్రసాద్ పై ఖమ్మం జిల్లా, కేరళ రాష్ట్రంలో గతంలో మొత్తం 12 కేసులు ఉన్నాయని వివరించారు.
సూర్యాపేటలో లాడ్జి లో ఉంటూ పగటిపూట తాళాలు వేసి ఉన్న ఇండ్లను గమనించి రాత్రిపూట ఆ ఇండ్ల తాలాలను కట్టర్ సహాయంతో కట్ చేసి ఇంట్లోకి చొరబడి దొంగతనం చేసి హైదరాబాద్ వెళ్లి దొంగిలించిన సొత్తులో కొంత దాచుకొని మిగతా సొమ్ము తన స్నేహితులైన మురుగేష్, అంజాద్, రోషన్ లతో కలిసి పంచుకొని, కొంత కుదువ పెట్టి ఆ డబ్బులతో ఆన్లైన్లో బెట్టింగులు ఆడుతూ, విహారయాత్రలు చేస్తూ జల్సాలు చేసేవారని ఎస్పీ వివరించారు. కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ జి. రాజశేఖర్, ఎస్సైలు యస్.కె. యాకూబ్, ప్రవీణ్ కుమార్, కుశలవ, సైదులు క్రైమ్ సిబ్బంది కరుణాకర్, కృష్ణ, సైదులు, ఆనంద్, శివ కృష్ణ , మధు, ఐ.టి. సెల్ సుధాకర్ లను సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, , ఎస్పీనాగేశ్వర్ రావు , డి.ఎస్.పి పరిక నాగభూషణం పాల్గొన్నారు.

## చికిత్స కోసం లక్ష ఎల్ఓసి మంజూరు



**బాల్కొండ, విశాల భారతి:** పేద మహిళ చికిత్స కోసం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఎల్ఓసినీ మంజూరు చేయించారు. మోర్తాడ్ మండలం సుంకెట్ గ్రామానికి చెందిన నర్సు మోకాలి శాస్త్ర చికిత్స చేయించు కోవడం కోసం హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చేరారు. చికిత్స కోసం ఎక్కువ మొత్తంలో డబ్బు ఖర్చవుతుండడంతో వారి కుటుంబం సభ్యులు ముత్యాల సునీల్ కుమార్ ని సంప్రదించారు. ఆయన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లక్ష రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించి దాని కాపీని వారి కుటుంబం సభ్యులకు అందజేశారు. అడగగానే ప్రభుత్వం నుండి సహాయం చేయించిన సునీల్ కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## అరకొర నిధులు కేటాయించడం సరైనది కాదు

- బడ్జెట్ ను సవరించి నిధులు పెంచాలి
- పిడిఎస్ యూ డిమాండ్

**సూర్యాపేట, విశాలభారతి**: విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించడం సరైనది కాదని,బడ్జెట్ ను సవరించి నిధులు పెంచాలిని పిడిఎస్ యూ సూర్యాపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ చంద్ర పుల్లా రెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో బడ్జెట్ లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిందని, కాని 31,389 కోట్లు మాత్రమే కేటాయించిందని గుర్తు చేశారు.మొత్తం 2,75,891 కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో ఇది కేవలం 11.3 శాతం నిధులు మాత్రమే అని, ఎప్పటినుండో విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థి సంఘాలు విద్యారంగం బాగుపడాలంటే కనీసం విద్యారంగానికి బడ్జెట్ లో 30 శాతం నిధులు కేటాయించాలని అన్నారు. సమావేశంలో బన్నీ, షరీప్, మహేష్,లిఖిత, అశ్విని, అనూష, అఖిల, పాల్గొన్నారు.



## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**చిట్యాల, విశాలభారతి**: చిట్యాల మండలం ఉరుమడ్ల లో ప్రగతి విద్యామందిర్,సాయి విద్యానికేతన్ పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులుగా ప్రజా ప్రతినిధులుగా వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా విద్యార్థులు చేతిలో పుస్తకాలను పట్టుకొనితరగతి గదులకు వెళ్లి పాఠ్యాంశాల బోధించిన తీరు ఆకట్టుకుంది. ప్రతి విద్యార్థి విద్యార్థులందరు ఎంతో ఉత్సాహంగా తమ బాధ్యతలను అద్భుతంగా నిర్వర్తించారు. అనంతరం ఉత్తమ ప్రదర్శన చేసిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గుత్తా మహేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పంతంగి నర్సింహ్మా, ఉపాధ్యాయులు పట్ల జనార్ధన్, ఉయ్యాల శేఖర్,పంతంగి హంసశ్రీ, ఎండీ రఫిక్,అశోక్, నిర్మల, ధనలక్ష్మి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



## విగ్రహ దాతకు ఘన సన్మానం

- సత్కరించిన యువజన సంఘం అధ్యక్షులు, కమిటీ సభ్యులు

**రామన్నపేట, విశాలభారతి**: బోగారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు మేడి అంజి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కార్యక్రమానికి విగ్రహ దాత ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ ను కమిటీ అధ్యక్షులు, సభ్యులు కలసి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపి, శాలువాతో సన్మానినట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మేడి కృష్ణ, విగ్రహ ఏర్పాటు కమిటీ అధ్యక్షులు మేడి రవీందర్, గౌరవ అధ్యక్షులు మేడి యాదయ్య, ఉపాధ్యక్షులు చింతల మల్లేష్, మేడి సాయి బాబా, ప్రధాన కార్యదర్శి చింతల వెంకటేష్, కోశాధికారి మేడి నర్సింహా, సహాయ కార్యదర్శి మేడి రామలింగం, సభ్యులు మేడి నర్సింహా, మేడి మల్లేష్, చిరంజీవి, నాయకులు ఎస్కే. మోహిన్, జల్లా శ్రీనివాస్, జరుపటి రాంబాబు, బిన్. యాదవ్, బైకానీ మల్లేష్, పాల్గొన్నారు.



## సిపిఐలో చేరికలు

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లా కేంద్రంలోని శనివారం రాజీవ్ నగర్ 22వ వార్డుకు చెందిన ఐదు కుటుంబాలు సుమారు 30 మంది పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు సమక్షంలో శనివారం సిపిఐ పార్టీలో చేరినారు. వారికి కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సమస్యలపై అనునిత్యం పోరాడే పార్టీ సిపిఐ అని నిరంతరం ప్రభుత్వాలపై పోరాటం చేస్తూ కార్మిక, కర్షకులకు అండగా ఉంటుందని అన్నారు. సీపీఐ పార్టీలో చేరినందుకు వారికీ అభినందనలు తెలుపుతూ పార్టీ ఇచ్చే కార్యక్రమాలు పిలుపులన్నిటిలోనూ పాల్గొనాలని క్రమశిక్షణ గల కార్యకర్తలు ఉండాలని కోరారు. పార్టీ లో చేరిన వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీలో చేరటం మాకు గర్వంగా ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ ఆసియా సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నిమ్మల ప్రభాకర్, బూర మురళి, వార్డు సభ్యులు వాడపల్లి వెంకన్న పెంద్ర కృష్ణ, నవీన్, వెంకటేష్, నాగరాజు, ఎల్లయ్య వెంకన్న, పెంద్ర నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాలు అమలు చేయాలి

- నెమ్మాది వెంకటేశ్వర్లు
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి



**సూర్యాపేట, విశాలభారతి**: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ లో ఏండ్ల తరబడి పెండింగ్ లో వున్న షెడ్యూల్ పరిశ్రమల లో పని చేసే కార్మికులకు గత ప్రభుత్వము వేతన సవరణ బిల్లు ను అమలు చేయకుండా 10 ఏండ్లు గడిపిందనీ.. కొత్తగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వము షెడ్యూల్ పరిశ్రమల 5 ఏండ్ల కోక సారి వేతన సవరణ జీవోను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు. 202425కు సవంత్సరనికి గాను ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కార్మిక సంక్షేమానికి నిధులు కేటాయింపులు చేయకపోవడం అన్యాయమన్నారు. అసంఘిత రంగము లో పని చెసే హమాలీ, భవన నిర్మాణ రంగం, ట్రాన్స్పోర్ట్ కార్మికుల పట్ల ఈ బడ్జెట్ లో కనీసం కనికరం, సానుభూతిని కూడ చూపించక పోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రభుత్వము లోనైన కార్మికుల , కష్ట జీవుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.



## సర్పంచ్ లకు ఘన సన్మానం

**దేవరుప్పుల, విశాలభారతి:** మండల 32 గ్రామాలకు చెందిన సర్పంచ్ పదవి కాలం పూర్తి అయిన సందర్భంగా మండల ప్రజా పరుషత్ కార్యాలయంలో ఎంపీపీ బస్వ.సావిత్రి మల్లేశం,జెడ్పిటిసి పల్లా.భార్గవి సుందర్ రాం రెడ్డి గారు సర్పంచ్ లకు మెమెంటో శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ లు గ్రామాల్లో అభివృద్ధి చేయడంలో ముఖ్య పాత్ర పోషించారు అని బిఆర్ఎస్ ప్రభుత్వం లో సీఎం కల్వకుంట్ల. చంద్రశేఖర్ రావు,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు ఎర్రబెల్లి.దయన్న గారి సహకారంతో గ్రామాల్లో అత్యధిక నిధులు తీసుకొచి గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీలు, వైకుంఠధామాలు, సరియేషన్ సెట్స్, నర్సరీలు,పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు,జిపి ట్రాక్టర్, ట్రాలీలు,హెడ్మాస్ లైట్లు, మొక్కల పెంపకం,CC రోడ్లు,ఫార్మేషన్ రోడ్లు ,సైడ్ డ్రెన్స్ ఇంటి ఇంటి కి సురక్షిత తాగునీరు,ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేసిన ప్రఖ్యాత మీ సర్పంచ్ లకే దక్కుతుంది అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ కత్తుల.విజయ్ కుమార్ ఎంపీటీసీ లు గూగులోత్. ఆశజోతిభగవన్,బానోత్. యాకు నాయక్, కొడకండ్ల మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణమూర్తి డైరెక్టర్ కుతాటి నరసింహులు పాల్గొన్నారు.



## సమ్మె నోటీసు అందజేత

- ప్రాథనోపాధ్యాయుడికి సమర్పించిన రన్ మియా

**మఠంపల్లి విశాలభారతి:** ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మె కార్యక్రమంలో భాగంగా మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ గారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్. రనిమియా మరియు మధ్యాహ్నం భోజనం కార్మికులు షేక్ బేగం షేక్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్, రనిమియా, భోజన కార్మికులు, షేక్ బేగం షేక్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు



## సభను విజయవంతం చేయాలి

**చౌటుప్పల్, విశాలభారతి**: పట్టణ కేంద్రంలోని జయశ్రీ గార్డెన్ లో టిఆర్ఎస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశంఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యేకూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మరియు ఇన్చార్జ్ శ్రీధర్ పాల్గొనడం జరిగింది. వారు మాట్లాడుతూ కృష్ణ ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం కె ఆర్ ఎం బి కి అప్పగించే చర్యలను నిరసిస్తూ టిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు ఈనెల 13 తారీఖున నల్గొండలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు ప్రజా ప్రతినిధులు రైతు సంఘాలు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలోసింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, బొడ్డు శ్రీనివాసరెడ్డి గుండబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుంది

- టీపీసీసీ ఉపాధ్యక్షులు
- చామల కిరణ్ కుమార్ రెడ్డి



**శాలిగౌరారం, విశాలభారతి:** ప్రధాని మోదీ పదేళ్ల కాలంలో కాంగ్రెసు ను విమర్శించడం తప్ప దేశానికి చేసింది శూన్యమని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శాలిగౌరారం లో ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందిన రైతు జోగు మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి,మల్లయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. మల్లయ్య కుటుంబానికి 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వందేళ్లపైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ దేశంలో పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి ఎంతో కృషి చేసిందని,దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిందన్నారు. దేశంలో రాబోయే ఎన్నికల్లో 350 పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.మోదీ తాను దేశానికి ఏమి చేస్తానో చెప్పకుండా నెహ్రూ,ఇందిరా గాంధీ నాయనకత్వాన్ని, రాహుల్ యాత్రను విమర్శించడం అవివేకమన్నారు. పేద ప్రజల సగటు ఆధాయాన్ని తుంగలో తొక్కి అదాని, అంబానీలను ప్రోత్సహింస్తున్న మోదీ ఈ ఎన్నికలో ఓడిపోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అడ్వకేట్ యుగంధర్, జడ్పీటీసీ ఎర్ర రణీలయాదగిరి, పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ఎర్ర చైతన్య, నాయకులు మహేందర్ రెడ్డి, పెరుమాండ్ల నరేష్, లోడంగి మహేష్ తదితరులు పాల్గొన్నారు



## పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్, విశాలభారతి:** మండలంలోని కోయిలగూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె సురేందర్ రెడ్డి,విద్యా కమిటీ చైర్మన్ వర్కాల రఘురాం తెలిపారు. తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ స్వపరిపాలన దినోత్సవం ముఖ్య ఉద్దేశం పిల్లలు అన్ని రంగాలలో అనుభవిజ్ఞులై ఉండాలని జీవితంలో భవిష్యత్తులో ఏ పాత్ర పోషించాల్సి వచ్చిన దానికి ముందుగానే అవగాహన కల్పించడమేనని ఆయన అన్నారు. ఈరోజు పిల్లలు ఎంచుకున్న తమ తమ పాత్రలలో నటించడమే కాదు జీవించడమే జరిగిందని అయన అన్నారు. ముఖ్యమంత్రిగా యశ్వల్, జిల్లా కలెక్టర్గా వర్గాల స్నేహ దర్శిని చేశారు అందులో ముఖ్యంగా సీఎం పాత్రధారులు యశ్వల్ సీఎం కాన్వాయి ఇలాంటి వాహనశ్రేణితో తన ఆహాభావాలతో విద్యార్థులను ఉపాధ్యాయులను అలరింప చేశాడని అందుకుగాను వారికి బెస్ట్ అవార్డు అందజేశారని వారు ఒక ప్రకటనలో తెలిపారు.



## సమ్మెను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

**చౌటుప్పల్, విశాలభారతి**: పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ఈ నెల 16న సమ్మె ను జయప్రదం కోరుతూ సిఐటియు బిఆర్టియు ఏఐటియుసి కార్మిక సంఘాల జైంట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మరియు బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి ఇచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు కృష్ణారెడ్డి, చిరిక సంజీవరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, బొజ్జ బాలయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూల నందీశ్వర్, బత్తుల దాసు, కొంత శ్రీనివాస్ రెడ్డి, బోయ యాదయ్య, బిఆర్ టియు నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమం నిర్వహణ

**చౌటుప్పల్, విశాలభారతి:** మున్సిపాలిటీ లోని పలిగొండ రోడ్డులో నూతనంగా నిర్మించిన శివాలయం నందు బాతరాజు పార్వతీ వెంకటరమణ షష్టిపూర్తి సందర్భంగా శివదీక్ష స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.




# ఏరులై పారుతున్న మద్యం

**భద్రాచలం, విశాలభారతి:** భద్రాచలం పుణ్యక్షేత్రంలో రాములోరి తీర్థానికి బదులు మద్యం చుక్కలు ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి గుడికి బదులు అడుగడుగునా మద్యం షాపులే దర్శనమిస్తున్నాయి. సుదీర్ఘ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులు దారి పొడవునా మద్యం బెల్ట్ షాపుల నిర్వహణ చూసి ఒకింత ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఇది రాములోరి పుణ్యక్షేత్రమేనా అనే అనుమానం వచ్చేటట్లు బెల్ షాప్ ల వ్యవహార శైలి కనిపిస్తుంది ఎక్కడ చూసినా తాగి ఊగే యువకుల్ని చూడటం వలన ఇక్కడ మద్యం బెల్ట్ షాపుల అమ్మకాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమయ్యేలా వచ్చిన భక్తులకు తేటతెల్లమవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బెల్ట్ షాపులు నిర్వహణపై ఎక్సైజ్ అధికారులను ఉక్కు పాదం మోపాలి అని చెప్తే ముఖ్యమంత్రి మాటలను కూడా పెడసేవన పెట్టి భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ఎడతెరిపి లేని మద్యం తుఫానును చూసి భక్తులు మనోభావాలు దెబ్బతింటున్నాయని వాపోతున్నారు పుణ్యక్షేత్రంలో పుణ్యాలు కన్నా పాపం తాండవిస్తుందని అభిప్రాయపడ్డారు మద్యం సిండికేట్ చీకటి వ్యాపారం తారాస్థాయికి చేరిన అరికట్టే ఎక్సైజ్ అధికారులు ఉన్నారా లేరా అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.



# ఉన్నత స్థితికి ఎదగాలి

**గరిడేపల్లి, విశాలభారతి:** ప్రతిభ గల విద్యార్థులకు సమాజం ఎప్పుడు తోడ్పాటునందిస్తుందని, తల్లిదండ్రులు, సమాజ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి విద్యార్థి పట్టుదల క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి జిలకర రామస్వామి అన్నారు. శనివారం గరిడేపల్లి మండలం వెలిదండ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ మరియు వెలిదండ పూర్వ విద్యార్థులు శౌరి మరియు మిత్రుల సహకారంతో ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు సుంకరి క్రాంతి కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ మరియు స్టేషనరీ సామాగ్రిని ఉచితంగా అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె కనకయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రాయిరాల శౌరి, సివి రావు, బుచ్చారావు, కెవి సత్యనారాయణ, కళావతి, సువర్ణ, లక్ష్మయ్య, నాగయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు

# టికెట్ ను చెవిటి వెంకన్నకు ఇవ్వాలి

- మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తొనుకునూరి సైదులు గౌడ్

**నూతనకల్, విశాలభారతి**: భువనగిరి పార్లమెంట్ టికెట్ ను బీసీ బిడ్డ అయిన చెవిటి వెంకన్న యాదవ్ కు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని దశాబ్దాల కాలంగా పార్టీ నిర్మాణం కోసం ప్రాణాలను సైతం అడ్డుపెట్టి నిరంతరం ప్రజాసమస్యల కొరకై, ప్రజల అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తు నిస్వార్థంగా ఇప్పుడు ప్రజల మధ్యనే ప్రజలకు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నిరంతరం అండగా ఉంటూ 15 ఏళ్లు ప్రతిపక్షంలో ఉన్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ తుంగతుర్తిలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మందుల సామెల్ గెలుపు కోసం నిరంతరం కష్టపడిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,రైతుబిడ్డ, చెవిటి



వెంకన్న యాదవ్ కు ఎంపీ టికెట్ కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్వాయి పరశురాములు, శ్రీధర్, మిరియాల వెంకట్,పాల్వాయి కార్తీక్,దిలీప్,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# మోసపూరిత బడ్జెట్ ఎన్నడూ లేదు

**సూర్యాపేట, విశాలభారతి:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా తిరుగమన బడ్జెట్ అని 6 గ్యారంటీలను అటకెక్కించే బడ్జెట్ అని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంట జగదీశ్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సూర్యాపేటలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై విరుచుకుపడ్డారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని నేటితో తేలిపోయిందన్నారు. ప్రభుత్వానికి ఐదు నుండి 6 నెలల సమయం ఇవ్వాలని మా నేత కేసిఆర్ చెప్పడం జరిగిందన్న జగదీష్ రెడ్డి, రైతులను చెప్పులతో కొట్టండి అనే మాట్లాడే అహంకారాన్ని ప్రశ్నించకుండా ఎలా ఉంటామన్నారు. ఇటువంటి మోసపూరిత బడ్జెట్ ను దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇప్పటి వరకు ప్రవేశ పెట్టలేదని విరుచుకుపడ్డారు. సమావేశంలో బిఆర్ఎస్ వై. వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి, విశాల భారతి:**మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన బొందల యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. యాదగిరి కుటుంబ సభ్యులకు జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు శనివారం పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సహాయంతో పాటు ఒక క్వింటాల్ బియ్యం, గ్యాస్ సిలిండర్ ను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుర్మిద్ద మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, జిల్లెల్ల ఆంజనేయ స్వామి దేవాలయ చైర్మెన్ కొమ్మ గోని రవిగౌడ్, వైస్ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ తోటపల్లి బాల మైసయ్య, మాజీ కోఆప్షన్ మెంబర్ గుమ్మకొండ బాల్ జంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# భవిష్యత్ తరాలకు నిర్దేశకులుగా ఎదగండి

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్
- అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న ఇష్టా విద్యాసంస్థలు
- ఇష్టా విద్యా సంస్థల చైర్మన్ కోట కార్తీక్

పటాన్ చెరు,విశాలభారతి:రేపటి తరాలకు భవిష్యత్తు బాగుపడాలంటే విద్య ఒక్కటే మార్గమని పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ అలీ ఫ్యాకల్టీ ఆఫ్ సివిల్ సర్వీసెస్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం రాత్రి అమీన్ పూర్ మండలం బీరంగూడలో గల బాలాజీ కన్వెన్షన్ హాల్లో ఇష్టా విద్యా సంస్థల చైర్మన్ కోట కార్తీక్ ఆధ్వర్యంలో జరిగిన ఐఐటి రామయ్య ఇష్టా విద్యాసంస్థల ఫేర్వెల్ పార్టీ సెలబ్రేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాట శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ అలీ ఫ్యాకల్టీ ఆఫ్ సివిల్ సర్వీసెస్, ఎడ్యుకేషన్ సైకాలజిస్ట్ సివిఎన్ శాస్త్రీయులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... నేటి ఉరుకులు పరుగుల జీవితంలో తమ తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎంతో శ్రమకోర్చి చదివిస్తున్నారని దానికి అనుగుణంగా విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి భవిష్యత్ తరాలకు పదిమందికి ఉపాధి నిచ్చే విద్యావేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇష్టా విద్యాసంస్థలు ఐఐటి ఫౌండేషన్ / నీట్ ఫౌండేషన్ లక్ష్యంగా, ఈసీఐఎల్ లో మొట్టమొదటి ఐఐటి అకాడమీని 2012 లో ఎమ్మెల్సీ, ఐఐటి చుక్కారామయ్య ప్రారంభించిన ఇష్టా విద్యాసంస్థ 30 మంది విద్యార్థులతో మొదలై అనతి కాలంలోనే 43 ప్రయివేట్ పాఠశాలలకు ఐఐటి/నీట్ ఫౌండేషన్ కోర్సులను అందించడం అభినందనీయమన్నారు. ఇష్టా విద్యా సంస్థల చైర్మన్ కోట కార్తీక్ మాట్లాడుతూ..ఇష్టా సివిల్ సర్వీసెస్ అకాడమీ, ఇష్టా జూనియర్ కాలేజ్, ఇష్టా డిగ్రీ కాలేజి, ఇష్టా బిజినెస్ స్కూల్ లను ప్రారంభించి, మంచి విద్య బోధన అందిస్తూ ర్యాంకులతో ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నట్లు చెప్పారు. ఇష్టా సంస్థ యొక్క అవకాశాలను, అవసరాలను వినియోగిస్తున్న సమయంలో కోవిడ్ 19 కరోనా భయంకరమైన మహమ్మారి దేశమంతుట విద్యాసంస్థలను విద్యార్థుల జీవితాలను ధ్వంసం చేసిందని, ఇష్టా విద్యాసంస్థలు సహా కరోనా ప్రభావాన్ని ఎదుర్కోవాల్సి వచ్చిందని, అయినా వెనుకంజ వేయకుండా ఆన్లైన్ విద్యను అందించి విద్యార్థుల భవిష్యత్తు ఇబ్బందులు లేకుండా ఉపాధ్యాయ బృందాలను కుటుంబాలకు సహకారం అందించిందని, ఇదే సందర్భంలో విద్యార్థుల కుటుంబాలకు ఇష్ట నిర్వహిస్తున్న ప్రాంతాలలో 80కి పైగా బస్తీలలో, గ్రామాలలో ఆహారం, నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మానవతా దృక్పథంతో సేవలు అందించాయన్నారు. రెండు సంవత్సరాలు ఇష్టా విద్యా సంస్థలు సేవలు అందించి తమ లక్ష్యాన్ని సాధిస్తూ పురోగమనములో పయనిస్తూ విద్యార్థి లోకానికి దశ దిశను నిర్దేశిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసనిస్తూ ముందుకు సాగుతూ 10 వసంతాలు పూర్తి చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇష్టా విద్యాసంస్థలు నేడు ఆంధ్రప్రదేశ్ లో 4 బ్రాంచ్ లు, తెలంగాణలో 7 బ్రాంచ్ లతో మొత్తం 11 బ్రాంచ్ లతో కార్పొరేట్ కి మించిన విద్యని అందిస్తూ ఎన్నో స్టేట్ ర్యాంకులు, ఐఐటీ, నీట్ ర్యాంకులు సాధించడం మా ఇష్టా విద్యా సంస్థలకే చెల్లిందన్నారు. ఈ సందర్భంగా ఇష్టా విద్యాసంస్థల చైర్మన్ అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆలరించాయి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరస్పాండెట్స్ నాగరాజ్, జోసెఫ్, ప్రమోద్, అమరేందర్, రమేష్, దీప, విలియమ్స్, ప్రవీణ, ఇష్టా విద్యాసంస్థల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో విజయవంతమైన 'ప్రమాణ–2024'








- అలరించిన మూడు రోజుల సాంకేతిక, సాంస్కృతికోత్సవం
- మిన్నంటిన కోలాహలం

**పటాన్‌చెరు,విశాలభారతి**: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో ఫిబ్రవరి 8 నుంచి 10వ తేదీ వరకు 'ప్రమాణ2024' పేరిట నిర్వహించిన మూడు రోజుల సాంకేతిక సాంస్కృతికోత్సవం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో వర్సిటీలోని విద్యార్థులు వివిధ రంగాలలో తమ ప్రతిభ, నైపుణ్యాలను ప్రదర్శించి, ప్రేక్షకుల మన్ననలను చూరగొన్నారు. ప్రమాణ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపాసన కామినేని కొణిదెల, గౌరవ అతిథిగా విచ్చేసిన విశాఖ ఇండస్ట్రీస్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జి. వంశీకృష్ణ ఫెస్ట్ ను లాంఛనంగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. లింగ భేదం లేకుండా విశేషమైన విజయాల కోసం కృషిచేయాలని, అత్యుత్తమ పని తీరును కనబరచాలని ఉపాసన హితవు పలికారు. వ్యక్తుల అభిరుచులు, ఆసక్తులను బట్టి ఆయా రంగాలను ఎంచుకుని, అందులో రాణించాలని వంశీ సూచించారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ ఫెస్ట్ లో విద్యార్థుల ప్రతిభ, నైపుణ్యాలను పరీక్షించే అనేక కార్యక్రమాలు జరిగాయి. ట్రెజర్ హంట్, డాన్స్ వర్క్ షాప్, ఆటో ఎక్స్పో, బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్ వంటి అనేక కార్యక్రమాలను ఉత్సాహంగా నిర్వహించారు. వీటికి అదనంగా, వర్క్ షాప్లు, వివిధ పోటీలు, పాటలు, ర్యాంప్ వాక్, నృత్యాలు వంటి సాంకేతికసాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో నిబిడీకృతంగా ఉన్న ప్రతిభను ప్రదర్శించడానికి తోడ్పడ్డాయి. కళాకారుల ప్రతిభా ప్రదర్శన విభాగంలో, నేపథ్య గాయకులు రామ్ మిరియాల, సాహితీ చాగంటి సినీ పాటలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఎన్టీఈ డేటా ప్రాంతీయ అధినేత సంజీవ్ దేశ్పాండే రెండో రోజు కార్యక్రమంలో పాల్గొని, పలు పోటీల విజేతలకు ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. ఇక చివరి రోజు ప్రాజెక్ట్ 91, నినా సుర్దాతో కూడిన డీజే నెట్తో ఫెస్ట్ ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమం విద్యార్థులందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి సంగీత యాత్రను కొత్త కోణంలోకి తీసుకెళ్లింది. ఈ ఫెస్ట్ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలు, ఇతరత్రా కార్యక్రమాలలో జంట నగరాలలోని పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు కూడా పాల్గొని, తమ ప్రతిభా, నైపుణ్యాలను ప్రదర్శించారు. గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు పర్యవేక్షణ, మార్గదర్శనంలో రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, అధ్యాపక సలహాదారు ప్రొఫెసర్ పి.త్రినాథరావు, స్టూడెంట్ లెఫ్ట్ అధికారి జియో సిరిల్ పొడిపర, పలువురు అధ్యాపకులు, కోర్ కమిటీ ఈ ఫెస్ట్ ను పర్యవేక్షించి, విజయవంతంగా పూర్తయ్యేలా కృషిచేశారు.

# విద్యారంగానికి

**అరకొర నిధులు ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ లో విద్యారంగానికి కేవలం 7.75% నిధులు మాత్రమే కేటాయించడం సరికాదని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి.శివకుమార్ అన్నారు. ఈ నిధులు సరిపోవని ఇంకా పెంచాలన్నారు. వాస్తవానికి బడ్జెట్ లో విద్యారంగానికి 30% నిధులు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో 15% నిధులు విద్యకు కేటాయిస్తామని చెప్పారని గుర్తు చేశారు. విద్యకు నిధుల కేటాయింపుపై పునరాలోచన చేసి సవరించి 15% అయినా ఇవ్వాలన్నారు. బిఆర్ఎస్ పాలన వల్ల రాష్టం అప్పుల కూపంగా మారిందన్నారు. బడ్జెట్ లో యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాల కొసం కేటాయించిన రూ.500కోట్లు ఏ మేరకు సరిపోవని, ప్రతి యూనివర్సిటీకి రూ.300కోట్ల నుంచి రూ.1000కోట్ల వరకు నిధులు కేటాయించి విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలన్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టల్స్ కి సొంత భవనాల నిర్మాణానికి కృషి చేయాలన్నారు. పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు రూ.5500 కోట్లు ఉన్నాయని, వెంటనే వాటిని విడుదల చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు విద్యారంగంలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీని పూర్తి చేయాలన్నారు. ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు అండగా ఉండాలని శివకుమార్ అన్నారు.





# వెంకటయ్యకు నివాళులు

**దేవరుప్పుల, విశాలభారతి:** ధర్మపురం గ్రామంలో ఈరోజు వేషముల వెంకటయ్య మరణించిన విషయం తెలుసుకొని ఆయా పార్టీలకు చెందిన నాయకులు వారి పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి,నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ చంద్ర పుల్లారెడ్డి నాయకత్వంలో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుండి ధర్మాపురం గ్రామంలో క్రియాశీలకంగా పని చేసిన వేషముల వెంకటయ్య మరణం తీరని లోటని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ బత్తుల సత్తయ్య,రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు,బిఆర్ఎస్ నాయకులు గండిపల్లి యాకయ్య, దౌపాటి రవి, పులిగిల్ల యాకయ్య, నర్రా యాదగిరి, దౌపాటి నర్సయ్య, దౌపాటి కొమురయ్య, వంగాల చిన్న యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పెద్ది కృష్ణమూర్తి గౌడ్ జన్మదిన వేడుకలు

**దేవరుప్పుల, విశాలభారతి**: మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ జన్మదినం సందర్భంగా మండలకేంద్రంలోని ప్రధాన చౌరస్తా ప్రాంగణంలో మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి,పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ను ఘనంగా శాలువాలతో సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా పెద్ది కృష్ణమూర్తి గౌడ్ కేకును కోయగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేకును తినిపించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్. మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్,యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్, సీనియర్ నాయకులు మాసంపల్లి మహేందర్,రెడ్డి రాజుల రమేశ్, ధరావత్ దేవా నాయక్,దామెర అనిల్ కుమార్, పారుపల్లి శ్రీను, పులిపంపుల భాస్కర్, యాదగిరి, పాల్గొన్నారు.




# ప్లాస్టిక్ వాడకం మానేద్దాంప్రకృతితో మమేకమై జీవిద్దాం

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి** :మానవ జీవన విధానం పర్యావరణహితంగా ఉండాలని, దీనికి ప్లాస్టిక్ నిషేధం తప్పనిసరని అబ్దుల్లాపూర్ మెట్ ఎంఈవో వెంకట్ రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ వశిష్ట గ్రామర్ హైస్కూల్ లో జాతీయ హరితదళ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు జిల్లా స్థాయిలో ఏకపాత్ర అభినయం, నాటక ప్రదర్శన పోటీలు నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ నేతృత్వంలో హరితదళ సమన్వయకర్త, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 21 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన డ్రామా, నాటకాలు, ఏకపాత్ర అభినయాలు ఆహుతులను అలరించాయి. ఎంఈవో వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల జీవన సమతుల్యం దెబ్బతింటోందని అన్నారు. ప్లాస్టిక్ భూతం నేల, నీరు, ఆహారం, గాలిని, జంతుజాలాన్ని నాశనం చేస్తోందని అన్నారు. రేపటి తరం బాగుండాలంటే ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయం అవసరం అన్నారు. వశిష్ట స్కూల్ కరస్పాండెంట్ మీనేంధర్ రావ్, ప్రిన్సిపాల్ మమత మాట్లాడుతూ పర్యావరణం కాలుష్యం వల్ల మానవ మనుగడ కష్టం అవుతోందని, ఇది దేశ వికాసానికి విఘాతం కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ జీ సీ ఇంచార్జ్ రాజశేఖర్, కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు, జ్యూరి సభ్యులు మురళి మోహన్ చారి పాల్గొన్నారు. విజేతలకు నగదు ప్రోత్సహకాలు, బహుమతులు అందజేశారు.

# గ్రూప్ 4లో మెరిసిన పేదింటి ఆణిముత్యం

**శాలిగౌరారం, విశాలభారతి:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన గ్రూప్ ఫోర్ ఫలితాల్లో శాలిగౌరారం మండలం మాధవరం కలాన్ కి చెందిన జేరిపోతుల సంతోష్ కుమార్ రాష్ట్ర స్థాయిలో 75 వ ర్యాంకు ,నల్లగొండ జిల్లా స్థాయిలో మూడవ ర్యాంకు సాధించి జిల్లాకు వన్నెతెచ్చాడు. బాసర ట్రిబుల్ ఐ టి లో బీటెక్, జే ఎన్ టి యు హైదరాబాద్ లో ఏంటె క్ పూర్తి చేసిన జేరిపోతుల సంతోష్, ఎస్ ఐ కి రాసి మెరిట్ మార్కులు వచ్చిన రన్నింగ్ మిస్ అయ్యింది. రైల్వే లో అసిస్టెంట్ లోకో పైలట్ కి సెలక్ట్ అయిన క్కొన్ని సమస్యలతో వచ్చిన ఉద్యోగాన్ని కోల్పోయ్యారు. ఐన పట్టుదలతో ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలనే సంకల్పంతో కష్టపడి చదివాడు.ఈ క్రమంలోనే అతను గ్రూప్



4 పరీక్ష రాయగ అత్యుత్తమ ప్రతిభతో 203.59 మార్కులు సంపాదించి రాష్ట్ర స్థాయి లో 75 వ ర్యాంకు, నల్లగొండ జిల్లా లో 3 వ ర్యాంక్ సాధించాడు. మట్టి లో పుట్టిన మాణిక్యం లాగా పేదింటి నుంచి మెరిసిన ఆనిముత్యం అని , సంతోష్ ను పలువురు అభినందించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
9 ఆదివారం, 11.02. 2024 హైదరాబాద్
vishalabharathi Telugu Daily



# భూతద్ధం భాస్కర్ నారాయణ ట్రైలర్ చాలా ప్రామిసింగ్‌గా వుంది

: మాస్ కా దాస్ విశ్వక్ సేన్

శివ కందుకూరి హీరోగా రూపొందిన యూనిక్ క్రైమ్ థ్రిల్లర్ 'భూతద్ధం భాస్కర్ నారాయణ'. స్నేహాల్ .. శశిధర్, కార్తీక్ నిర్మించిన ఈ సినిమాకి పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. డిఫరెంట్ కంటెంట్ కాన్సెప్ట్ తో రూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ నుంచి ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో టీజర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచింది. అలాగే న్యూ ఏజ్ స్టార్ కంపోజర్ శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్న ఈ చిత్రం టైటిల్ సాంగ్ వైరల్ అయ్యింది. మార్చి 1న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ రోజు మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ఈ చిత్రం ట్రైలర్ ని గ్రాండ్ గా లాంచ్ చేశారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. రాజ్ కందుకూరి గారు నా కెరీర్ బిగినింగ్ లో ఎంతో సపోర్ట్ చేశారు. ఇది నా సినిమా వేడుకలానే అనిపిస్తుంది. ట్రైలర్ లో శివ చాలా ప్రామిసింగ్ గా కనిపిస్తున్నారు. ట్రైలర్ కూడా చాలా ఆసక్తికరంగా వుంది. శ్రీ చరణ్ నేపధ్య సంగీతం అద్భుతంగా చేశారు. దర్శకుడు పురుషోత్తం రాజ్ సినిమా చాలా గ్రిప్పింగ్ గా తీశారని ట్రైలర్ చూస్తుంటే అర్ధమౌతోంది. టైటిల్ లోనే తన అభిరుచి కనిపిస్తోంది. టీం అందరినీ ఆల్ ది బెస్ట్. మార్చి 1 సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుంది. అందరూ తప్పకుండా థియేటర్స్ లో చూడాలి'' అని కోరారు. దర్శకుడు పురుషోత్తం రాజ్ మాట్లాడుతూ.. 'భూతద్ధం భాస్కర్ నారాయణ' అందరూ ఎంజాయ్ చేసే చిత్రం. అందరి ఇంటిముందు ఒక దిష్టి బొమ్మ వుంటుంది. ఆ దిష్టి బొమ్మ గురించే ఈ కథ. అదేంటి అనేది సినిమా చూస్తున్నపుడు తెలుస్తుంది. ట్రైలర్ లో రివిల్ చేయని ట్విస్ట్ లు సినిమాలో చాలా వున్నాయి. మర్చి 1న థియేటర్ లో రివిల్ అవుతాయి'' అన్నారు నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ.. చాలా డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే సినిమా ఇది. ఖచ్చితంగా మంచి విజయం సాధించి, శివకి మంచి విజయాన్ని ఇస్తుందనే నమ్మకం వుంది. ఇందులో చాలా కొత్త ఎలిమెంట్ ని ప్రయత్నించారు. అది ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం వుంది. నిర్మాతలు ప్యాషన్ తో ఈ సినిమా చేశారు. ఈ వేడుకకు విచ్చేసిన విశ్వక్ సేన్ కి థాంక్స్'' తెలిపారు.



# బ్లాక్ డ్రెస్సులో శృతి మైండ్ బ్లోయింగ్

సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్ శృతి హాసన్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. గత ఏడాది సంక్రాంతి రేసులో మెగాస్టార్ చిరంజీవితో వాల్తేర్ వీరయ్య, బాలయ్యతో వీరసింహారెడ్డి సినిమాలతో బ్లాక్ బస్టర్ హిట్స్ ని తన ఖాతాలో వేసుకుంది. ఏడాది ఆఖరులో సలార్ మూవీతో మరో సూపర్ హిట్ ని సొంతం చేసుకుంది. ఏడాదిలో మూడు సక్సెస్ లతో మంచి ఊపు మీద ఉన్న కూడా శృతి హాసన్ సినిమాల పరంగా స్పీడ్ లేదు. సెలక్టివ్ గానే మూవీస్ చేస్తోంది. ఎక్కువ టైం తన మ్యూజిక్, ఫ్యాషన్ ఈవెంట్స్, బాయ్ ఫ్రెండ్ కోసం స్పెండ్ చేస్తోంది. ప్రస్తుతం ఈ అమ్మడు డెకాయిట్ అనే సినిమాలో నటిస్తోంది. అడవి శేష్ ఈ చిత్రంలో శృతి హాసన్ కి జోడీగా నటిస్తున్నాడు. యాక్షన్ లవ్ స్టోరీగా ఈ మూవీ తెరకెక్కుతోంది. సలార్ పార్ట్ 2 కూడా సెట్స్ పైకి వెళ్లనుంది. సినిమాలో ఆమె పాత్ర పరిధి తక్కువే అయిన కథ నేరేషన్ మొత్తం శృతి హాసన్ పాత్ర మీదనే నడుస్తుంది. ఈ అమ్మడు రెగ్యులర్ గా ఇన్ స్టాగ్రామ్ లో సందడి చేస్తూ ఉంటుంది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతాయి. లక్షల్లో లైక్స్ సొంతం చేసుకుంటాయి. కలర్ ఫుల్ కాస్ట్యూమ్స్ తో శృతి హాసన్ కవ్వించే అందాలు ఆమె ఫ్యాన్స్ కి కావాల్సినంత వినోదం అందిస్తూ ఉంటాయి. తాజాగా బ్లాక్ ఫ్రాక్ లో హాట్ ఫోటోషూట్ ని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది. ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. స్టైలిష్ ఫోజులుతో థైస్ అందాలు కనిపించే విధంగా హాట్ లుక్స్ తో శృతి హాసన్ ఈ పిక్స్ లో కట్టిపడేస్తోంది. ఈ ఫోటోలకి ఏకంగా 1.12 లక్షల వ్యూస్ వచ్చాయి. అలాగే ఫ్యాన్స్ నుంచి అదిరిపోయే కామెంట్స్ కూడా వచ్చాయి. శృతి హాసన్ అందాలని వర్ణిస్తూ ఫ్యాన్స్ డిఫరెంట్ ఎమోజీ లతో కామెంట్స్ పెడుతున్నారు.

# ఘనంగా 'భామాకలాపం 2' ట్రైలర్ లాంచ్

విలక్షణ నటి, నేషనల్ అవార్డ్ విన్నర్ ప్రియమణి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'భామాకలాపం 2'. ఫిబ్రవరి 16 నుంచి ఈ మూవీ నేరుగా ఆహాలో రిలీజ్ అవుతుంది. సీరత్ కపూర్, శరణ్య ప్రదీప్ కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీ ట్రైలర్‌ను విజయవాడలోని రెయిన్ ట్రీ పార్క్ కమ్యూనిటీలో రిలీజ్ చేశారు. ఆ కమ్యూనిటీలో ఉండే మహిళలు అందరూ ఎంతో ఉత్సాహంగా ఈ లాంచ్ ఈవెంట్ లో పాల్గొన్నారు. ప్రియమణి, సీరత్ కపూర్, శరణ్య ప్రదీప్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈవెంట్ లో గృహిణిలందరూ గేమ్స్‌లో పార్టిసిపేట్ చేశారు. ప్రియమణి, సీరత్ కపూర్, శరణ్య ప్రదీప్‌లతో మాట్లాడారు. ఫిబ్రవరి 16న ఆహాలో డైరెక్ట్‌గా స్ట్రీమింగ్ అవుతున్న 'భామాకలాపం 2' సినిమా తప్పకుండా అందరూ చూడదగ్గ సినిమా అంటున్నారు మేకర్స్. ఇప్పటికే విడుదలైన టీజర్, స్వప్న సుందరి అనే సాంగ్, ఇప్పుడు విడుదలైన ట్రైలర్.. 'భామాకలాపం 2' సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. ఆహా స్టూడియోస్‌తో కలిసి బాపినీడు, సుధీర్ ఈదర అసోసియేషన్ డ్రీమ్ ఫార్మర్స్ నిర్మిస్తున్నారు. ప్రియమణి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రంలో సీరత్ కపూర్, శరణ్య, రఘు ముఖర్జీ, బ్రహ్మాజీ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి అభిమన్యు తడిమేటి దర్శకత్వం వహించారు. కొన్నాళ్లు ముందు విడుదలైన భామాకలాపం ఓటీటీలో ఎంత పెద్ద సక్సెస్ అయిందో అందరికీ తెలిసిందే. దానికి కొనసాగింపుగా 'భామా కలాపం 2' ఫిబ్రవరి 16న అలరించనుంది. ఇందులో అనుపమ మోహన్ అనే యూట్యూబర్ పాత్రలో ప్రియమణి అందరినీ ఆకట్టుకోనున్నారు.





# 'ఉత్సవం' మ్యూజిక్ ప్రమోషన్స్ స్టార్ట్

ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్‌తో అందరినీ ఆకట్టుకున్న ఇంపాక్ట్ ఫుల్ తెలుగు డ్రామా 'ఉత్సవం' మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా ప్రధాన పాత్రలలో అర్జున్ సాయి రచన, దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని హార్న్‌బిల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ నిర్మించారు. అనూప్ రూబెన్స్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఉత్సవం ఫస్ట్ సింగిల్ ఫస్ట్ కిస్. టైటిల్ సూచించినట్లుగా, ఈ పాట హీరో ఫస్ట్ కిస్ అనుభవానికి సంబంధించినది. కథానాయిక పాత్ర పోషించిన రెజీనా కసాండ్రా అనుకోకుండా హీరో పెదవులపై ముద్దు పెట్టుకుంది, అతను తన అదృష్టాన్ని నమ్మలేకపోతాడు, పాట, డ్యాన్స్ తో హీరో తన ఆనందాన్ని వ్యక్తపరుస్తాడు. అనూప్ రూబెన్స్ మాస్ బీట్ లతో గ్రూవీ యూత్‌ఫుల్ నంబర్‌ను అందించారు. అనంత శ్రీరామ్ సాహిత్యం యూత్ ఫుల్ గా ఉంది. రామ్ మిరియాల రామ్ తన డైనమిక్ వోకల్స్ తో పాటకు అదనపు ఉత్సాహాన్ని తెచ్చారు. దిలీప్ ప్రకాష్ తన డ్యాన్స్, ఎక్స్‌ప్రెషన్స్‌తో అదరగొట్టాడు. ఫస్ట్ కిస్ మ్యూజిక్ ప్రమోషన్‌లకు పర్ఫెక్ట్ స్టార్ట్, అద్భుతమైన కంపోజిషన్, అద్భుతమైన గానంతో ఈ పాట మ్యూజిక్ చార్ట్‌లను రాక్ చేయబోతోంది.



# హాట్ ఫొటో షూట్ జాన్వీ

జాన్వీ కపూర్ .. బాలీవుడ్ యంగ్ హీరోయిన్. అక్కడి కుర్రాళ్ల చూపులన్నీ తన చుట్టూ తిప్పకుంటున్న బ్యూటీ. హిందీలో ఆమె ఇంతవరకూ చేస్తూ వచ్చిన సినిమాలు .. అందువలన వచ్చిన క్రేజ్ తక్కువనే. కానీ సోషల్ మీడియా ద్వారా ఆమె పెంచుకున్న ఫాలోయింగే ఎక్కువ. ఎప్పటికప్పుడు తన హాట్ ఫోటో షూట్ లతో ఆమె మత్తెక్కిస్తూనే ఉంది. తాజాగా ఆమె నుంచి వచ్చిన హాట్ పిక్స్ అభిమానులకు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పాలరాతి శిల్పంలా .. గులాబీ రేకులను గుమ్మరించి చేసిన శిల్పంలా ఆమె కనిపిస్తోంది. సౌందర్యమంటే ఇది .. మత్తు కళ్లు ఒలికించే మాధుర్యమంటే ఇది అన్నట్టుగా అనిపిస్తోంది. సొగసుల జలపాతాన్ని తలపించే ఈ సౌందర్యాన్ని రెండు కళ్లతో ఆస్వాదించడం అసాధ్యమే. ప్రస్తుతం హిందీ ప్రాజెక్టులు చేతిలో ఉన్న ఈ సుందరి, తెలుగులో 'దేవర' సినిమా చేస్తోంది. కొరటాల దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా రూపొందుతున్న ఈ సినిమాలో ఆమె కథాకాయికగా అలరించనుంది. ఇక మరో వైపున చరణ్ 16వ సినిమాలోను ఆమెనే హీరోయిన్ అనే టాక్ కూడా బలంగా వినిపిస్తోంది. చూస్తుంటే టాలీవుడ్ లో ఈ బ్యూటీ బిజీ అయ్యేలానే కనిపిస్తోంది.

# ఛాట్ బస్టర్ గా మారిన "ఫ్యామిలీ స్టార్" ఫస్ట్ సింగిల్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న "ఫ్యామిలీ స్టార్" సినిమా నుంచి రిలీజ్ చేసిన ఫస్ట్ సింగిల్ 'నందనందనా..' ఇన్‌స్టంట్ ఛాట్ బస్టర్ అయ్యింది. ఈ పాట మెలొడియస్ గా ఉంటూ మ్యూజిక్ లవర్స్ ఫేవరేట్ సాంగ్ గా మారుతోంది. ఈ పాట సక్సెస్ తో దర్శకుడు పరశురామ్ పెట్ల మ్యూజిక్ టేస్ట్ మరోసారి ప్రూవ్ అవుతోంది. డైరెక్టర్ పరశురామ్ సినిమాల్లో మ్యూజిక్ కు మంచి ఇంపార్టెన్స్ ఉంటుంది. ఆ సినిమా మూడ్ కు, సందర్భానికి కావాల్సినట్లు ట్యూన్ సెలెక్ట్ చేసుకుంటారు పరశురామ్ పెట్ల. ఎలాంటి పాట ఆ సినిమాకు ఆకర్షణ అవుతూ, ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుందో పర్ఫెక్ట్ గా గెస్ చేయగలరు పరశురామ్ పెట్ల. ఆయన గత సినిమాలు "గీత గోవిందం"లో ఇంకేం ఇంకేం ఇంకేం కావాలే, "సర్కారు వారి పాట"లోని కళావతి..కళావతి పాటలు ఎంత పెద్ద హిట్ అయ్యాయో చూశాం. ఇప్పుడు "ఫ్యామిలీ స్టార్"లో 'నందనందనా..' పాటతోనూ ఆయన అదే మ్యాజిక్ సాంగ్ సెలెక్షన్ చేశారు. లిరిసిస్ట్ అనంత్ శ్రీరామ్, సింగర్ సిధ్ శ్రీరామ్, మ్యూజిక్ డైరెక్టర్ గోపీ సుందర్ కాంబోతో పరశురామ్ పెట్ల సూపర్ హిట్ మ్యూజిక్ కాంబో "ఫ్యామిలీ స్టార్" తో రిపీట్ అవుతోంది.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.